ప్రజాశక్తి

ఆదివారం అనుబంధం

మే 10, 2015

ఎన్.టి.ఆర్. నన్ను బతికించారు

చిరు దివ్వెలు

రణబీర్ కపూర్-నీతు

సల్మాన్ ఖాన్-సుశీల

త్రిష -ఉమా కృష్ణన్

బెస్ట్ సెలబ్రెటీ...

అమ్మతో ఒక్క క్షణం సెలబ్రేట్ చేసుకుంటే చాలనే సెలబ్రెటీస్ చాలా మంది. వెండి తెరవేల్పులైనా అమ్మ ముందు బంగారు బుల్లి తల్లులే. రాక్‌స్టార్లైనా చిన్నప్పుడు అమ్మ వేలు పట్టుకుని రాకింగ్ హార్స్ ఎక్కి ఆడినవాళ్లే. ఎంతెత్తుకు ఎదిగినా అమ్మ ముందు ఒదిగి ఉండే నిజమైన స్టార్సెందరో. ఎపుడో కానీ అరుదుగా అమ్మ వెంట కనబడి మనకు కొత్తగా పరిచయమవుతారు. ముఖానికి పసితనాన్ని విరబూసుకు వస్తారు.

అప్పటి వరకు హుందాగా, స్టైలిష్‌గా, తమకంటూ ప్రత్యేకమైన మేనరిజంతో తళుక్కుమనే మన తారలు అమ్మ పక్కన చిన్నపిల్లలైపోతారు. అమ్మ తోడున మరింత మురిపెంగా కనిపిస్తారు. అమ్మ చలువ తగిలితే అంతే మరి. మనలోని పసితనం పాలపై మీగడలా మోమున పరుచుకుంటుంది. ఎంత వయసు వచ్చినా అమ్మ నీడన లోకం మరచి చిన్నారులమైపోతాం. అమ్మ చేతి వంటకు ఏదీ సాటి రాదనేది ఎంత నిజమో, అమ్మ పట్టున సెలబ్రేట్ చేసుకున్న క్షణాలకు మించినవి కూడా ఏవీ లేవన్నట్టు ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తున్నారు చూడండీ తారలు. బెస్ట్ సెలబ్రెటీ అమ్మే కదా...

జూ. ఎన్టీఆర్-షాలిని

ఐశ్వర్యారాయ్-బృంద

కంగనా రౌనత్-ఆశా రౌనత్

ప్రియాంక చోప్రా-మధు చోప్రా

కత్రీనా కైఫ్- సుజాన్నే

నాగచైతన్య-లక్ష్మి

హేమ మాలిని-ఈషా

ప్రజాశక్తి
snehaweekly.praja@gmail.com

బాబాల బండారం

జీవితంలో వేగం పెరిగింది. వేదనలూ పెరిగాయి. కష్టాలకు కారణాలను తరచి చూసుకునే కొద్దిపాటి సమయమూ కుంచించుకు పోయింది. ఇదే అదనుగా ఇన్‌స్టంట్ సలహాలతో సేద తీరుస్తామంటూ సదనాలూ, సేవాశ్రమాలూ సందుకొకటి, గొందికొకటి పుట్టుకొచ్చాయి.

నిన్న మొన్నటి దాకా బ్లాకులో టిక్కెట్లమ్మినవారు, మతి స్థిమితం లేనట్లు గమ్యం లేకుండా తిరిగినవారు, గొర్రెలు మేపుకున్న వారు సైతం బాబాలుగా, స్వామీజీలుగా, మాతలుగా, అమ్మలుగా అవతారమెత్తేస్తున్నారు. అందుకనుగుణంగా ఆకారం, ఆహార్యంలో కొద్దిపాటి మార్పులు చేసుకుంటున్నారంతే. కేశాలు పొడవుగా పెంచేసి...నుదుటిన భారీ కుంకుమ బొట్లు, మెడలో రుద్రాక్షలు, కాషాయ వస్త్రాలు ధరించేస్తున్నారు. నీళ్ల బాబా, గోటి స్వామీజీ, ఎంగిలి బాబా, స్పర్శ స్వామీజీ, నారికేళ మాతాజీ లాంటి పేర్లు పెట్టేసుకుంటున్నారు. కష్టాలు తీరుస్తామని, రోగాలు నయం చేస్తామని, సంతాన భాగ్యం కలిగిస్తామని (ఈమధ్య మగపిల్లలను మాత్రమే పుట్టిస్తామనీ చెప్తున్నారనుకోండి) ధనవంతులను చేస్తామని నమ్మిస్తున్నారు.

వీరిలో మాట్లాడే స్వయం ప్రకటిత 'దేవుళ్లు'న్నారు. అడక్కుండానే అన్నీ చెప్పేసే అమ్మోర్లున్నారు. భక్తుల మనసు లోగుట్టును విప్పే మాంత్రికులున్నారు. కాకపోతే ఎంట్రీ ఫీజు, ఎగ్జిట్ ఫీజు మాత్రం అదిరిపోతుంది. ఫీజు చెల్లించాక అన్ని బాధలకూ విరుగుడుగా ధ్యానాలు, పూజల పేరిట బాధితులను అందినంత దోచుకుంటారు. సమస్యల పరిష్కారం కావుకానీ స్వామీజీలకు మాత్రం కాసుల వర్షమే.

అందుకు కావాల్సిందల్లా మేజిక్కులు చేయగల సత్తా, సమ్మోహన పరచేలా మాట్లాడే శక్తి వుంటే చాలు. హస్త లాఘవంతో చేతిలోంచి విభూతి తీయడం, నోట్లోంచి శివలింగాలు, అంగుళీకాలు తీయగల్గితే చాలు. భక్తి ముసుగులో నమ్మించగలిగితే జనం గొర్రెలే అని వారి ప్రగాఢ విశ్వాసం. ముందుగా శిష్య పరమాణువులు భక్తుల్లో భక్తులుగా కలిసిపోయి సమాచార సేకరణ చేసి సదరు స్వామీజీ/మాతాజీలకు చేరవేస్తారు. ముందుగా వీరితోనే కాళ్లకు మొక్కించుకుని తమ మహత్యాల గురించి ప్రచారం చేయించుకుని ... అమాయక భక్తులను నమ్మించి నట్టేట ముంచేస్తారు.

ఇహ భక్తుల సంగతి! సమస్యలు వచ్చాయంటే బుద్ధిని కాక ... బాబాల మాయమాటలను నమ్ముతారు. వారి దర్శనభాగ్యం కోసం గంటల తరబడి పడిగాపులు కాస్తారు. ఒకవేళ బాబాల మోసాలు బైట పడినా భయం, మూఢనమ్మకం వారిని నోరు మెదపనివ్వదు. ఆ నిశ్శబ్దాన్ని బద్దలు కొట్టాలన్నా, అలాంటి వారి ఛాయలకు కూడా పోకుండా చేయాలన్నా... వారిలో అవగాహనా జ్యోతులను వెలిగించాలి. అశాస్త్రీయ ధోరణులపై పోరాడాలి. అప్పుడే 'మగపిల్లవాడు కలగాలంటే మా మందులు వాడండంటూ' ఏ బాబా పత్రికా ప్రకటన ఇచ్చే సాహసం చేయడు.

■

◆ మనలో మాట



టపా

ఇది చూసైనా స్పందించాలి

ఈ వారం స్నేహ ఆద్యంతం ఆసక్తిగా ఉంది. కవరు పేజీ 'వినిపించని విలాపం' చదివాం. అందులో వితంతువుల జీవితం చాలా కర్కశంగా, దారుణంగా ఉంది. ఒంటరి మహిళల్లో ఏ రకమైన చైతన్యం లేకపోవడమే ప్రధాన కారణం. బిడ్డగా, భార్యగా, తల్లిగా జీవించడమే గొప్ప అని నూరిపోస్తుంటారు పెద్దలు. అన్యాయం జరిగినప్పుడు ఏ ఒక్కరు అండగా ఉండరు. పూర్వజన్మ పాపం. నీ ఖర్మ అని ఒదిలేస్తారు. పుణ్యక్షేత్రాల్లో ప్రాణం వదిలితే పుణ్యమని... అక్కడ అడుక్కొని తినడమే అలాంటి ఆడదాని బ్రతుకులో మిగిలిందని చెప్పడం వల్లే ఇలాంటివి ఇంకా జరుగుతున్నాయి. ఈ కథనానికి ప్రభుత్వం స్పందించి వారికి కొంత ఊరట కలిగించే ప్రయత్నం చేయాలి. మధురం కొంత మేరకు బాగుంది. మధుర జ్ఞాపకాలతో ఒంటరి జీవితం గడపడం. సమాజంలో స్త్రీకి ఇప్పుడున్న సమాజంలో కష్టమైన పని. రచయిత ముగింపు మధురంకి వదిలేశాడు. ఎవరి ఇష్టం వారిది దాసరిగారి సినిమాలు ఎక్కువ సార్లు చూశాను. బలిపీఠం సినిమా కథ ఆసాంతం ఆలోచింపజేస్తుంది. రుచి అభిరుచులను కూడా చక్కగా పండించారు దాసరి. అందులో ఒక పాట చాలా బాగుంటుంది. ఇక 'బుల్లిబకాసురులు' బతికేది కూలీ బ్రతుకు వారి కుటుంబం తినడానికి పనికి వచ్చే పిల్లల్లో ఎలా బతకగలరు. ఈ పిల్లలకు ఉన్న జబ్బును దాతలపై ఆధారపడకుండా ప్రభుత్వానికి నివేదించి, ప్రభుత్వం ద్వారా వైద్యం చేయించాలి.

బొడ్డేపల్లి కనకలక్ష్మి, పూజారి పేట, ఆమదాలవలస.

అనాథలను చేశారు

వినిపించని విలాపం కవర్ స్టోరీ చదివి చలించిపోయాం. ఇది వితంతవులకు మతం విధించిన శిక్ష. మన పీనల్ కోడ్‌లో లేనంత కఠిన శిక్ష. మను ధర్మం ఒక అప్రకటిత రాజ్యాంగం. ఇవన్నీ హిందూ సమాజంలో కొనసాగుతున్నాయి. వీటిని ప్రాథమిక హక్కులుగా రాజ్యాంగం అనుమతించింది. రాజ్యాంగంలో ద్వంద్వ ప్రమాణాలున్నాయి. వారణాశిలో ఉన్న పరిస్థితులను నేను దగ్గరుండి చూశాను. వీరంతా అనాథలుగా చేయబడినవారు

టి. శ్రీరామమూర్తి, గాజువాక, విశాఖ.

వింతగా ఉంది

ఈ వారం వింతలోకంలో ఇచ్చిన మూడు విషయాలు చాలా బాగున్నాయి. బుడ్డి డీజే చిన్న వయస్సులోనే డీజేగా మారి ప్రదర్శనలు ఇచ్చేస్తున్నాడు. ఒకవైపున డాక్టర్లు పిల్లలకు చిన్న వయస్సులోనే ఎలక్ట్రానిక్ వస్తువులను ఇవ్వకూడదు అని చెబుతుంటారు. మరీ ఈ చిన్నారి విషయంలో ఎలా ఇది సాధ్యమైంది. ఏది నిజమో మనమే నిర్ణయించుకోవాలి. మధురం కథ చాలా బాగుంది. అందులో మొగుడు చనిపోయాక కూడా తన కాళ్లమీద తాను బతికే అంశం నవ్య సమాజాన్ని మేల్కొలుపుతుంది. పురాతన కాలంలో పురుషుడు చనిపోయిన తర్వాత తాను తనువు చాలించడం వంటి మూఢ నమ్మకాలకు చెక్ పెట్టే అంశంగా ఉంది.

సుబ్బు, కడప.

స్ఫూర్తిని నింపింది

కేవలం వికలాంగుల కోసమే తన జీవితం అంకితం చేయడం... వారంతా ఈ సమాజంలో ఉన్నత స్థానానికి ఎదగాలి అనే తాపత్రయం చాలా బాగుంది.

శివ, కమలాపురం

ఈ సంచికలో....

చిరు దివ్వెలు

కవర్‌స్టోరీ 14

'బతుకు... బతకనివ్వ'ను దాటేశారు. 'ఎదుగు... ఎదగనివ్వ'ను ఒడిసి పట్టారు. ఏ వేదాంతం, సిద్ధాంతం గూడు కట్టుకోని వయసులోనే జీవిత పరమార్థాన్ని గుండె నింపుకున్నారు. సాటి మనిషి, తోటి మిత్రుడి భవితే ఈ నవ యువత చరిత అని చాటుతున్నారు. ఎదుటి వాళ్లని తమతో పాటు మెరుగైన జీవితానికి ప్రయాణం కట్టించిన వీరిది ఒక్కొక్కరిది ఒక్కో తరహా. చిరు ప్రయత్నాలతో పెను మార్పుల్ని సృష్టిస్తున్నారు. తాము నేర్చుకున్నదాన్ని మరో నలుగురికీ పంచేవాళ్లు కొందరైతే, నైతిక వ్యాపారంతో లాభాల్ని పంచుతున్న వారు కొందరు.

సందర్భం 3
'పచ్చ' సంతకం

చూద్దామా 4
లంక ఆరాధ్యుడు రావణుడు

వింతలోకం 5
మోముపై పుత్రుడి పచ్చబొట్టు

కథ 6
చీమా చీమా ఎందుకు పుట్టావ్?

సినిమా కబుర్లు 10
ఎన్.టి.ఆర్ నన్ను బతికించారు

నవ్వుల్-పువ్వుల్ 18

కొత్త పుస్తకాలు 19
జాతి కథల ఖజానా జిజ్ఞాసులకు నజరానా

జ్ఞాపకం 21
సన్నాయిల్లో పదనిసలు

బాల 22
ఎన్ని చిత్రాలున్నాయి?

రుచి 24
సమ్మర్‌లో సొరకాయ

యూట్యూబ్ @10

12

నరసింగపిట్టి నాదస్వర నిలయం 13

'పచ్చ' సంతకం

ఎదపై పచ్చగా పరచుకున్న ప్రియురాలి పేరైనా, పిడికిలిపై ఎర్రగ్గా బిగుసుకున్న విప్లవ తీరైనా ప్రతిబింబించేది. రంగుల లతల్లో అల్లుకుపోయిన మనోహరి వయ్యారాన్నైనా, నలుపు గీతల్లో చిక్కుకుపోయిన యుద్ధ ఖైదీ విషాదాన్నైనా బంధించేది. భావ ప్రకటనకైనా, భావోద్వగ నాట్యానికైనా విడిదిచ్చేది. పదికాలాలు నిలిచిపోయే 'పచ్చ' సంతకం టాట్టూ.

అది మరణాల్ని రచించింది, విరహాల్ని రగిలించింది, వైరాలను నడిపించింది. అది వివరాల్ని అందించింది, బంధాల్ని అతికించింది, మానవతను పట్టిచ్చింది. టాట్టూ దొంగలది, వేశ్యలది, ఖూనీకోరులది, క్రూరులది. టాట్టూ బాధితులది, ప్రేమికులది, విప్లవకారులది, ధీరులది. నుదిటిపై రాసుకున్న సులువైన గీతైనా, దేహమంతా విస్తరించుకున్న కళాఖండమైనా అది కళ పండిన మనిషి జాడ, కథ నిండిన మనసు నీడ.

వర్ణమయమైన ప్రకృతితో మమేకమయ్యే ందుకు చేసిన చిరు ప్రయత్నంతో ఈ టాట్టూ పుట్టి ఉంటుంది. మనకు బాగా పరిచయమున్న పచ్చబొట్టు, విదేశాల్లో బాగా క్రేజ్‌కెక్కిన టాట్టూ, జపాన్‌లో అద్భుత కళగా భావించే ఇరెజుమీ అన్నా వాటి స్వభావం ఒకటే. అయితే, టాట్టూ అని సర్వనామంగా మారింది మాత్రం ప్రసిద్ధ నావికుడు కెప్టెన్ కుక్ ద్వారానే. తన హెచ్‌ఎంఎస్ ఎండీవర్‌లో ప్రపంచాన్ని చుట్టొచ్చిన కుక్‌కు తహితీ, న్యూజిలాండ్‌లోని స్థానిక తెగలు ఈ తరహా కళను టాట్టూ(వ్‌గా పిలవడంతో ఆయన యూరప్‌కు 1771లో టాట్టూగా దాన్ని పరిచయం చేశాడు. అంతకు ముందు నుంచి యూరప్‌లో ఈ తరహా కళ ఉన్నా అప్పటి నుంచి టాట్టూ అనే పేరు స్థిరపడిపోయింది. పూర్వం గ్రీక్ యుద్ధ బానిసల్ని గుర్తించేందుకు వారిపై అంకెలతోటి, చిహ్నాలతోటి టాట్టూను వేసేవారు. ఈజిప్టు ఫారోల కాలంలోను టాట్టూలను వైద్యానికి ఉపయోగించారు. డైర్ ఎల్ బహారి అనే పురావస్తు ప్రాంతంలో 1898లో లభించిన మహిళల మమ్మీలను పరిశోధించిన డేనియల్ ఫోకెట్ అనే వైద్యుడు ఈ విషయాన్ని గుర్తించారు. రష్యాలోని ప్యాజీరిక్‌లో దొరికిన స్కింథియన్ నాయకుడి మమ్మీ కుడి భుజంపై ఉన్న టాట్టూ దాదాపు 2500 ఏళ్ల క్రితం నాటిది. ఇప్పటికీ సురక్షితంగా ఉన్న పురాతన ఆధారమిదే. హిట్లర్ సైన్యంలో సైనికుల రక్త వర్గాన్ని వారి చేతులపై ముద్రించేవారు. ఖైదీలకు నెంబర్లను టాట్టూగా వేసేవారు. చైనాలో అయితే నేరస్తులను గుర్తించడానికి వారి ముఖంపై టాట్టూ వేసేవారు. యూరప్‌లో వేశ్యలు, సముద్రపు దొంగలు, శిక్షపడినవారికి టాట్టూలను వేసేవారు.

ఆఫ్రికా, భారత్‌కు చెందిన తెగల్లో వివిధ స్థాయిలు, వయసులు, వర్గాలకు గుర్తుగా వేసేవారు. ధార్మిక సంకేతంగాను వాడేవారు. అమెరికాసేనలకు యుద్ధవిజయానికి, పోరాటానికి ప్రతీకగా టాట్టూను వేయించుకునే అలవాటు ఉంది. ఇలా అంతటా టాట్టూ ముద్రించుకు పోయింది. టాట్టూలకు బానిసలూ ఉన్నారు.

పురాతన స్కింథియన్ టాట్టూ

నలుపుందీ, తెలుపుందీ..

ఈ నాటికీ జపాన్, రష్యా, దక్షిణ అమెరికా, లాటిన్ తదితర దేశాల్లోని కొన్ని మాఫియా గ్రూపుల రహస్య సంకేతంగా టాట్టూ చెలామణిఅవుతోంది. అయితే, దీన్ని ఓ కళగా మంచికి ఉపయోగిస్తు న్నవారు ఉన్నారు. యువత తమ ప్రేమను, భావాల్ని ప్రదర్శించ డానికి టాట్టూను వేయించుకుం టున్నారు. ప్రియ మైన వారు దూరమైతే వారిని శాశ్వతంగా గుర్తుంచుకునేందుకు టాట్టూలను ఆశ్రయిస్తున్నారు. కొందరు గొప్ప సందేశాలను ఇచ్చేందుకు తమ దేహాన్నే వేదిగ్గా చేసుకుని టాట్టూలను వేయించుకుంటున్నారు. ఫిలిప్పీన్స్, కాంబోడియా తదితర దేశాల్లో అదృష్టానికి, దుష్ట శక్తుల నుంచి రక్షణకు ప్రత్యేక టాట్టూలను వేయించుకుంటారు. సామాజిక విప్లవాలకు, సేవకు గుర్తుగా ఒక్కో వర్గం ఒక్కో చిహ్నాంతో టాట్టూను లోగోలా వాడుకుంటున్నారు.

హాలీవుడ్ తారల నుంచి క్రీడా దేవుళ్ల వరకు ఎందరో వీటికి క్రేజ్ తీసుకువచ్చారు. రొమ్ము కేన్సర్‌కు శస్త్ర చికిత్స చేయుంచుకున్నవారు, కాలిన గాయాలు, విటిలిగో, పిగ్మెంటేషన్ తదితర చర్మ సమస్యలు ఉన్నవారు టాట్టూ ద్వారా రూపాన్ని సరిచేయించుకుంటున్నారు. అల్జీమర్స్, స్కిజోఫ్రీనియా లాంటి మతిమరుపు సమస్య ఉన్నవారికి వ్యక్తిగత సమాచారాన్ని టాట్టూలా వేసి తప్పిపోకుండా చూస్తున్నారు. టాట్టూ ఇంక్ పింగ్మెటేషన్‌ను వివిధ కేసుల ఛేధనలో ఫోరెన్సిక్ నిపుణులు ఉపయోగించుకుంటున్నారు. అయితే టాట్టూలతో ఆరోగ్య సమస్యలున్నాయి. టాట్టూల్లో వాడే ఇంక్ పడక చర్మం, రక్తం ఇన్‌ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంది. వాడే నీడిల్స్ కలుషితమవడం వల్ల హెచ్‌ఐవీ, హెర్పిస్, హెపటైటిస్ వంటి అంటువ్యాధులు సోకే అవకాశం ఉంది. చర్మపు డెర్మిస్ పొరలోకి ఇంక్ చేరి పిగ్మంటేషన్‌ను మార్చే టాట్టూను తొలిగించడం అంత తేలికేం కాదు. లేజర్ ట్రీట్‌మెంట్లు అందుబాటులోకి వచ్చినా కొన్ని వర్ణాలను మాత్రమే తొలగించగలరు. అయితే తాత్కాలిక టాట్టూలు వచ్చేశాయి.

-జేఎస్పీ

లంక ఆరాధ్యుడు రావణుడు

మన దేశ ప్రజలు శ్రీరాముడిని ఆరాధ్య దైవంగా కొలిచినట్టే శ్రీలంకలో రావణుడిని కొలుస్తారు. ఇక్కడ రాముడు చుట్టివచ్చిన ప్రదేశాలని చెప్పబడుతున్న వాటిని ఏవిధంగా అయితే పుణ్యస్థలాలుగా దర్శిస్తారో అదే విధంగా శ్రీలంకలో రావణుడి లంక, ఆయన సంచరించాడని చెబుతున్న ప్రదేశాలను దర్శిస్తారు. ఇక్కడ రావణుడి జలపాతం, మహా రావణుడి కోట, విభీషణుడి ఆలయం, మండోదరి శివాలయం వంటివి ఎన్నో ఉన్నాయి. అంతేకాదు ఆంజనేయ స్వామి, సౌమిత్రిలను కూడా ఆరాధిస్తారు.

రావణ జలపాతం

శ్రీలకంలోని కాండీకి (బౌద్ధ క్షేత్రం) సమీపంలో సముద్ర మట్టానికి 1,041 మీటర్ల ఎత్తున ఉన్న కొండలపై ఒక పెద్ద జలపాతం ఉంది. దాన్ని శ్రీలంకవాసులు 'రావణా ఎల్లా' అని పిలుస్తారు. దాని వెనుక ఒక పెద్ద గుహ ఉందని, దాంట్లోనే రావణుడు సీతను ఎత్తుకెళ్లినప్పుడు కొంతకాలం దాచి ఉంచాడని అక్కడివారు చెప్పుకుంటారు. అక్కడికి దగ్గరలోనే ఒక గుహలో రావణుడి పేరుతో ఒక దేవాలయం ఉంది. ఈ గుహలో ఉన్న శిల్పకళా నైపుణ్యం ఎంతో మెచ్చుకోదగింది. ఏనుగుల శిల్పాలు, దేవతల శిల్పాలు ఎంతగానో ఆకర్షిస్తాయి. అంతేకాదు ఈ గుహకు ఒక చారిత్రక కథ కూడా ఉంది. వేలాది సంవత్సరాల క్రితం మానవులను భక్షించే హోమోసెపియన్స్ అనే బాలగొండ జాతి మనషులు ఇక్కడ సంచరించేవారు. వారికి సంబంధించిన 10 అస్థిపంజరాలను ప్రముఖ పురావస్తు శాస్త్రవేత్త డా॥పాల్ దేరనియా ఈ గుహలోనే కనుగొన్నారు.

రావణకోట

శ్రీలంకలోని తిరుకోనీశ్వరం అనే ఆలయం పర్యాటకులకు అద్భుతమైన ప్రదేశం. పోర్చుగీసువారు దండయాత్ర చేసినప్పుడు ఈ ఆలయానికి సంబంధించిన చారిత్రక అవశేషాలను ధ్వంసం చేయడానికి ప్రయత్నించారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు కూడా ఉన్నాయి. అంతేకాదు ఈ ఆలయం అనేక సార్లు తుఫాను బారిన పడింది. అయితే ఆ ప్రాంతంలోనే రావణుడి కోట ఉంది. దీన్నే మహా రావణకోట అంటారని అక్కడి ప్రజలు చెప్తుంటారు. ఇక్కడి ప్రధాన మందిరం చుట్టూ దక్షిణమూర్తి, లింగోద్భం, చంద్రశేఖర, దుర్గ, భైరవ, చండీశ్వర, నవగ్రహాలు మొదలైన విగ్రహాలు పర్యాటకులను ఎంతగానో అలరిస్తాయి. ఇక్కడికి దగ్గరలోని కేతీశ్వరం అనే ప్రాంతంలో ఉమామహేశ్వర ఆలయాన్ని రావణుడి భార్య మండోదరి కట్టించిందని కూడా చెప్తుంటారు.

త్రికోణమలి-ట్రింకోమలి

ఈ ప్రదేశంలో ఏడు జలపాతాల నుంచి నీరు అత్యంత వేగంతో వస్తుంటాయి. ఈ జలపాతాలలో కొన్నిటిని నుంచి వచ్చే నీరు వణికించేంత చల్లగానూ, కొన్నిటి నుంచి వచ్చే నీరు సలసల మరిగేవిగానూ ఉంటాయి. ఇది ఒక అద్భుతమైన ప్రదేశం. దీన్ని కోణాచల దక్షిణ కైలాసమని కూడా అంటారు.

మున్నీశ్వరం

ఈ ఆలయం అతి పురాతనమైన ఆలయంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి శిల్పకళ అత్యంత అద్భుతంగా ఉంటుంది. ఇక్కడ మరో అందమైన ప్రదేశం సువారా ఎలియాలోని అశోకవనం. ఇక్కడే రావణుడు సీతాదేవిని బంధించాడని భావిస్తారు. అందువల్లే ఈ ప్రదేశంలో సీతాదేవి, ఆంజనేయుడి ఆలయాలను నిర్మించారు. ఈ ప్రాంతాన్ని అశోక అరమాయా అని కూడా అంటారు. ఈ ప్రాంతంలో సీతా అమ్మాన్ ట్రస్టు పేరుతో ఒక ట్రస్టును నెలకొల్పారు. ఇక్కడ అశోకచెట్లు దట్టంగా ఉంటాయి. లక్ష్మణుడు, సీతారాముల విగ్రహాలు దొరకడంవల్ల ఈ ప్రాంతంలోనే సీతను నిర్బంధించి వుంటారని ఇక్కడి ప్రజల నమ్మకం. ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దడానికి లంక ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చించింది.

విభీషణాలయం

రావణుడి సోదరుడైన విభీషణునికి ఒక ఆలయం ఉంది. ఇది కొలంబోకు సమీపంలోని కెలానియాలో ఉంది. కెలానియాని అప్పట్లో కళ్యాణి అని పిలిచేవారు. ఈ ప్రాంతాన్నే రావణుడు రాజధానిగా చేసుకున్నాడని అంటారు. ఈ ప్రాంతంలోని ఆలయాలు ఎంతో పురాతనమైనవి. ఈ ఆలయాలను బుద్ధుడు కూడా సందర్శించాడట.

రమసలఖండ లోనిదే సంజీవని

అనేక ఆయుర్వేద మూలికలు లభించే రమసలఖండ అనే పర్వత ప్రాంతం నుంచే

ఆంజనేయుడు సంజీవని అనే మూలికను తెచ్చి లక్ష్మణుడి ప్రాణాలు కాపాడాడని స్థానికుల విశ్వాసం. ఇక్కడికి దగ్గరలోని సబ్రగా మువాలో లక్ష్మణుడి మందిరం ఉంది. కుంభకర్ణుడి కుమారుడు నిహుంబా వల్లే ప్రస్తుతం నెగాంబోగా పిలుస్తున్న ప్రాంతానికి ఈ పేరు వచ్చిందని ఇక్కడి వారు చెప్తారు. శ్రీలంకలోని దాదాపు 300 గ్రామాలను రావణుడి పేరును పోలే పేర్లతో పిలు స్తారు. ఇక్కడ అనేక ప్రాంతాలలో రామ రావణుల కు యుద్ధం జరిగిందని చెప్పు కుంటారు. శ్రీలంకలోని కొండలు, రాళ్ళ, గుహలు, జలపాతాలు అనేక చోట్ల రామ రావణ ముద్రలు న్నాయి. అయితే ఇక్కడ కూడా మన దేశంలోలాగానే ఈ స్థలపురాణాలను కొట్టి పారేసేవారున్నారు.

చీమా చీమా ఎందుకు పుట్టావ్?

పెద్దింటి అశోక్ కుమార్
9441672428

సిపిఎం జాతీయ మహా సభల సందర్భంగా జరిపిన పోటీలో ద్వితీయ బహుమతి పొందిన కథ



మనిషిని చంపిన చీమ ....విచిత్రంగా ఉంది కదా ఏ ఈగనో అయితే కావచ్చు అనుకుంటాం. తేడాగా పడి, మనిషిని ఉరి తీశారని గ్రామర్‌లో చదివాం కాని, చీమ తేడాగా ప్రవర్తించి మనిషిని చంపిందని గ్రామంలో ఎప్పుడూ వినలేదు కదా!. కానీ నిజమేనండి బాబూ.. శ్రమజీవిగా చెప్పుకునే ఓ ఎర్రచీమ ఓ ఇల్లాలును చంపింది. నమ్మకపోతే ఈ రోజు సాయంత్రం ఐదు గంటలకు ప్రసారమయ్యే చీమా...చీమా..ఎందుకు పుట్టావ్. కార్యక్రమం చూడండి.. టీవీలో యాంకర్ టెన్షన్ పుట్టిస్తూ చెప్పుకుపోతుంది. ప్రేక్షకులు విచిత్రంగా వింటున్నారు. అరగంటకొకసారి ప్రకటన. అందరిలో ఆసక్తి.

ఇళ్లలో, ఆఫీసుల్లో, రోడ్ల మీద ఎక్కడ నలుగురు జమ కూడినా ఇదే చర్చ. ఒక్కొక్కరు ఒక్కోరకంగా ఊహించుకుంటున్నారు. రకరకాలుగా కథనాలు చెప్పుకుంటున్నారు. మొత్తం మీద సాయంత్రం ఐదు గంటలకు అందరు టీవీ ముందు కూర్చున్నారు.

అనేక ప్రకటనల తర్వాత ఐదు నిమిషాలు ఆలస్యంగా ప్రసారం మొదలైంది. యాంకర్ స్క్రీన్ మీద ప్రత్యక్షమయింది. చెప్పిన మాటలే మళ్లీమళ్లీ చెప్పి చిన్న బ్రేక్ తీసుకుంది. తర్వాత ఉద్వేగంగా చెప్పడం మొదలు పెట్టింది.

'అదొక మాములు పల్లెటూరు. కొన్నింటికి దూరంగా కొన్నింటికి దగ్గరగా కోటిలో ఒకటిగా ఉన్న చిన్న ఊరు. ఆ ఊరులో మేకల పోచయ్య అనే బడుగు జీవి ఉన్నాడు. అందరిలా మామూలుగా ఉంటే పోచయ్య వార్తలోకి ఎక్కేవాడు కాదు. అతడికో ఆపద వచ్చింది. అదేమిటో మా రిపోర్టర్ రవిని అడిగి తెలుసు కుందాం.....' అంటూ కొద్దిసేపు ఆగింది.

అందరూ కన్నార్పకుండా చూస్తున్నారు.

“రవీ...రవీ..వినిపిస్తుందా..రవీ అక్కడ ఏం జరుగుతోంది. పోచయ్యకు వచ్చిన ఆపద ఏంటీ. ఆయనఎక్కడున్నాడు”. అడిగింది యాంకర్.

స్క్రీన్ మీద రిపోర్టర్ రవి ప్రత్యక్షమయ్యాడు. “ఆ. . అనిత... నేనిప్పుడు ఏరియా ఆసుపత్రి ముందే ఉన్నాను. మేకల పోచయ్యది పక్క ఊరే. వారం రోజుల కిందట పోచయ్య భార్య ఈ హస్పి టల్ లోనే మరణించింది. అందరి లాదహన సంస్కారాలతోఊరుకో లేదు. తన భార్య మరణానికి కారణమె వరో చెప్పాలని ప్రజావాణిలో దరఖాస్తు పెట్టుకు న్నాడు అనితా...'

అతడి మాటలకు అడ్డువస్తూ “తర్వాత ఏం జరిగింది రవీ..” అడిగింది అనిత. 'అనితా ఆర్డీవో గారు దరఖాస్తును మెడికల్ ఆఫీసర్‌కు పంపించాడు అనితా. మెడికల్ ఆఫీసర్ పోచయ్యకు పోస్టు మార్టం రిపోర్ట్ ఇస్తూ ప్రభుత్వ డాక్టర్ల నిర్లక్ష్యం అసలే కాదని, హస్పిటల్‌కు వచ్చే సరికే పరిస్థితి చేయి దాటిపోయిందని కలుషి తమైన నీరు తాగడం వల్లనే ఇలా జరిగిందని చెప్పాడట... అనితా. జనం ఆసక్తిగా వింటున్నారు.

“రవీ.. తర్వాత ఏం జరిగింది.. పోచయ్య ఏం చేశాడు..”

“అనితా.. పోచయ్య ఇంట్లో నల్లా ఉంది. ఊరిలో నల్లాలు చూసే బాలమల్లు ఇంటి ముందు బైఠాయించాడు అనితా. హంతకులను శిక్షించాలని పట్టుబడుతున్నాడు..”

‘ఓకే రవీ..నేను నిన్ను మళ్లీ కాంటాక్ట్ చేస్తా.. అంటూ లైవ్ కట్ చేసింది అనితా.

“అదండి సంగతి పోచయ్య వికలాంగుడు. పోలియో వచ్చి చిన్నప్పుడే రెండు కాళ్ళు పడిపోయాయి. భార్యనే కూలీ నాలీ చేసుకుంటూ భర్తనూ పిల్లలను సాకుతుంది. భార్య చనిపోవడంతో పోచయ్య బతుకు అంధకారమైపోయింది. హంతకులను శిక్షించాలని బాలమల్లు ఇంటి ముందు ధర్నాకు దిగాడు. ఆ వివరాలు తర్వాత చూద్దాం. ఇప్పుడు స్మాల్ బ్రేక్” దండకం చదివినట్టుగా చెప్పి మాయమైంది.

రెండు నిమిషాల తర్వాత మళ్లీ ప్రత్యక్షమయింది.

30 వేల సెల్ఫీలు

ఇప్పుడందరూ సెల్ఫీల మోజులో... మాయలో పడి కొట్టుకుపోతున్నారు కదా. చైనా క్యాబ్ డ్రైవర్ టెంగ్ జియాఝిక్యూడా సెల్ఫీ పిచ్చి వుంది. చూశారుగా ఎలా పోజులిచ్చాడో! గత ఐదేళ్లలో ముప్పై వేల సెల్ఫీలు దిగాడట ఈయనగారు. వాళ్లందరూ ప్యాసెంజర్లే లెండి. వారి అనుమతితోనే సెల్ఫీ దిగుతుంటాడు టెంగ్. క్యాబ్ ఎక్కిన వారితో నవ్వుతూ, స్నేహపూర్వకంగా మాట్లాడుతూ, వారి బాధలు పంచుకుంటుంటాడు. జోక్స్ చెప్పి, పాటలు పాడి సంతోష పెడుతుంటాడు. మొదటి సెల్ఫీ 2011లో దిగాడు. ఆ ఫొటోలో వున్న ప్యాసెంజర్లు చాలా సేపటి నుంచి నిలబడి ట్యాక్సీ కోసం ఎదురుచూస్తున్నారట. చలికాలం కావడంతో మంచు బాగా కురుస్తోందప్పుడు. సరిగ్గా ఆ సమయంలో తమను గమ్యస్థానం చేర్చడానికి వచ్చినందుకు టెంగ్‌కు టిప్ ఇవ్వబోయారు. అతను తీసుకోలేదు. దాంతో వారు ట్యాక్సీ దిగబోయేముందు అతనితో కలిసి ఫొటో దిగారట. అది అతన్ని కదిలించివేసింది. ఇహ అప్పటి నుంచి ఈ సెల్ఫీల మోజులో పడిపోయాడు. అరవయ్యోపడిలో వున్న అతను రిటైరయ్యాకయినా సెల్ఫీలకు టాటా చెప్తాడో లేదో చూడాలి.

టెంగ్

మోముపై పుత్రుడి పచ్చబొట్టు

ప్రాణంగా ప్రేమించే వారి చిహ్నాలను పచ్చబొట్టు పొడిపించుకోవడం చూస్తుంటాం. టెక్సాస్‌కు చెందిన క్రిస్టీన్ సెక్రిస్ట్ ఏకంగా తన కుమారుడి బొమ్మనే టాటూ వేయించేసుకున్నాడు. ఫేస్‌బుక్‌లోనూ పెట్టేశాడు. అది కూడా మొహం మీద కావడంతో స్పందన మిశ్రమంగా వెల్లువెత్తింది. కొందరు అతగాడికి కొడుకు మీదున్న ప్రేమను ప్రశంసిస్తే... మరికొందరు అక్కడ కాకుండా మరెక్కడైనా వేయించుకుంటే బాగుండేదని సూచించారు. కానీ క్రిస్టీన్ మాత్రం 'ఒక అందమైన మోము మీద మరో అందమైన మొహం' అంటూ పొంగిపోతున్నాడు.

కృత్రిమ కండలు పెంచబోయి...



సినిమా హీరోల్లా సిక్స్ ప్యాక్‌లు, ఎయిట్ ప్యాక్‌లు కావాలంటే వచ్చేస్తాయా!? అందుకు కఠోర శ్రమ, పౌష్టికాహారం అవసరం. అవి లేనివారు అడ్డదోవలు తొక్కడానిక్కూడా వెనకాడరు. కృత్రిమ కండలు, పెట్టుడు కండలు అంటారే! వాటిని అతికించుకోవడానికైనా రెడీ అయిపోతారు. అలాంటోడే రొమారియో డోస్ శాంతోస్ అల్వెస్. పాతికేళ్ల ఈ బ్రెజిల్ యువకుడు మాంచి బాడీబిల్డర్. దాంతో మరింత భారీ కండలు పెంచాలన్న కోరిక పుట్టింది. అదీ వెంటనే వచ్చేశాయాలన్నది అతగాడి కోరిక. దాంతో ఆల్కహాలు, ఆయిల్‌ను ఇంజక్షన్ల ద్వారా చేతి కండరాల్లోకి ఎక్కించుకోవాలనుకున్నాడు. భార్యను ఆ పని చేయమన్నాడు. ఆమె కాదనడంతో...తనే స్వయంగా పశువులకు వాడే పేద్ద సిరంజులతో వాటిని ఎక్కించేశాడు. కండలు పెరిగినా... భరించలేనంత నొప్పి వదలకుండా పట్టి పీడించసాగింది. వైద్యులను కలిస్తే... ఆ కండలు రాళ్ల మాదిరిగా మారిపోయాయనిచేతులను తొలగించాల్సి వస్తుందని చెప్పేశారు. ఓ వైపు ఉద్యోగం ఊడింది. మరో వైపు భార్యకు ఆరు నెలల గర్భం. ఇంకోవైపు చికిత్స కోసం ఆస్పత్రిలో చేరాల్సి రావడం. చుట్టూ వున్న వాళ్ల వెక్కిరించడం...అలాంటి వాతావరణంలో ఆస్పత్రి బెడ్డెక్కిన రొమారియోకు ఓదార్పునిచ్చే వార్త ఒకటి చెప్పారు వైద్యులు. చేతులు తీసివేయనవసరం లేదని... రాళ్లలా మారిన కండల వరకు తొలగిస్తే సరిపోతుందని చెప్పడంతోఅతని మోములో వెలుగు కనిపించింది. ఆతర్వాత అలాంటి అడ్డమైన పద్ధతుల్లో కండలు పెంచుకోవడానికి ప్రయత్నించకూడదని నిర్ణయం తీసుకున్నాడు. ఇప్పుడు ఆల్ హ్యాపీస్ అనుకోండి.

యాసగా తెలుగును ఇంగ్లీషును కలిపి రిథమిక్‌గా 'అదండి మ్యాటర్...పోచయ్య కథ వింటే బాధ వేస్తుంది కదూ.. ఇప్పుడు కమాన్ పూర్ నుంచి మా రిపోర్టర్ లైన్‌లో ఉన్నాడు. అక్కడ ఏం జరుగుతుందో ఆయన్ను అడిగి తెలుసుకుందాం.. అంటూ లైవ్ కనెక్ట్ చేసింది.

సిగ్నల్ సరిగా అందలేదు. స్క్రీన్ మీద చుక్కలు, గుర్‌గుర్ శబ్దం కొద్ది క్షణాల్లో లైవ్ కనెక్ట్ అయింది. ఓ పూరి గుడిసెముందు రిపోర్టర్ ఉన్నాడు. పక్కన మరో వ్యక్తి

"ఆ...వెంకన్నా..వినిపిస్తుందా చెప్పు బాల మల్లు ఏమంటున్నాడు." అనితా మళ్లీ అడిగింది. "ఆ....అనితా...నేనిప్పుడు బాలమల్లు ఇంటి ముందే ఉన్నాను. అతనితోనే మాట్లాడుదాం." అంటూ పక్కనున్న వ్యక్తివైపు తిరిగి "బాల మల్లు గారు అసలేం జరిగింది. తన భార్య మీ వల్లనే చనిపోయిందని మేకల పోచయ్య అంటు న్నాడు. మీరేమంటారు.." అడిగాడు మైక్ అందిస్తూ.

బాలమల్లు భయం భయంగా చూశాడు. "అయ్యా.... నాకేం తెలవదు. కరెంటు ఉన్నప్పుడే ట్యాంక్ నింపుతా.గంట సేపు నల్లా ఇస్తా. ఒక్కోసారి నడిజామ్ రాత్రి వస్తది కరెంటు. రాత్రంతా నిద్రనే ఉండదు. ఇంత జేస్తే నాకిచ్చే జీతం రెండు వేలు. ఒక్కనాడు నల్లా రాకుంటే నన్నే తిడతారు. కరెంటు రాకుంటే నన్నే తిడతారు. మోటరు కాలిపోయినా నన్నే తిడతారు. బోరుపొక్కల నీళ్ళులేకున్నా...."

చెప్పుకుపోతున్న వాడిని ఆపుతూ "బాల మల్లుగారూ.. అసలు విషయం చెప్పండి... పోచయ్య భార్య ఎలా చనిపోయింది" అడిగాడు వెంకన్న.

బాలమల్లు గొంతు తడబడుతుంది."నాకేం తెలుసు సార్.. శివుని గుడి కాడ నల్లాల పైపు పలిగింది మాత్రం నిజమే. అది పోచయ్య ఇంటిదిక్కే పోతుంది. ఆడికి ఆశ వర్కర్‌తోని నెల రోజుల నుంచి మొత్తుకుంటున్నా ఏదన్నా జరిగితే నా మీదికి వత్తదని. ఎవలకన్నా చెప్పి మంచిగా చేయించమ్మా అని ఆమె వింటే గదా..." అన్నాడు.

వెంకన్న మైక్ అందుకుని "బాలమల్లు గారూ... పోచయ్య మీ ఇంటికి వచ్చాడుగదా. ఆయన ఇప్పుడు ఎక్కడున్నాడు..." అని అడిగాడు.

"అయ్యా ...జోగి జోగి రాసుకుంటే బూడిద రాలిందంటా. నా దగ్గరేముంది. తప్పు నాది కాదురా... ఆశావర్కర్‌ది అని చెప్పినవాడు ఇప్పుడు అక్కడే ఉన్నాడు.' అన్నాడు.

వెంకన్న మైక్ అందుకుని "అనితా ...అదీ సంగతి ఓవర్ టు స్టూడియో" అంటూ ముగించాడు.

తర్వాత చక్రాల బండి మీద పోచయ్య వెళ్తున్నట్టు, పిల్లలిద్దరు దీనంగా చూస్తున్నట్టు గుండెలవిసే సంగీతంతో విజువల్స్. తర్వాత అనిత ప్రత్యక్షం.

"చూశారుగా ఓ సామాన్యుడి న్యాయ పోరాటం. ఇప్పుడు పోచయ్య ఆశా వర్కర్ పుష్ప ఇంటిముందున్నాడు. అక్కడ ఏం జరిగిందో తెలుసుకునేముందు స్మాల్ బ్రేక్ " అన్నది అనిత.

స్క్రీన్ మీద రకరకాల ప్రకటనలు...

జనం చీమ గురించి మరిచిపోయారు. ఆసక్తిగా పోచయ్య కోసమే ఎదురు చూస్తున్నారు. రెండు నిమిషాల తర్వాత అనిత వచ్చింది. 'వెల్ కం టూ చీమా చీమా చీమా ఎందుకు పుట్టావ్... స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయింది. అభివృద్ధి పథకాలంటూ, పంచవర్ష ప్రణాళికలంటూ ప్రభుత్వాలు ఊదరగొట్టినా సామాన్యుడి బతుకులో మాత్రం మార్పులేదు. బతుకు పోరాటంలో అతడు ఓడిపోతూనే ఉన్నాడు. మేకల పోచయ్యకు న్యాయం జరుగుతుందా అనేది ఇప్పుడు ప్రశ్న. ఆశా వర్కర్ పుష్పగారు ఇప్పుడు ఫోన్ లైన్లో ఉనారు. పోచయ్య అక్కడ ఏం చేస్తున్నాడో తెలుసుకుందాం అన్నది.

స్క్రీన్ మీద ఫోన్ బొమ్మ. పక్కన పుష్ప ఫోటో, ఫోన్ మోగిన చప్పుడు...

'ఆ పుష్పగారూ...నమస్తేనండి...'

'ఆ నమస్తే'

కొద్దిసేపు గుర్‌గుర్‌మని శబ్దం రెండు వైపుల నుంచి 'హలో' అన్న మాటలు లైన్ క్లియర్.

'ఆ....పుష్పగారు.. నేను క్యూ టీవీ నుంచి మాట్లాడుతున్నాను. మీ నిర్లక్ష్యం వల్లనే పోచయ్య భార్య చనిపోయిందని ఆరోపణ. మీరేమంటారు.'

పుష్ప తొణక్కుండా మాట్లాడుతోంది. "ఆశా వర్కర్ అంటే అందరికీ చులకనే నండీ.... గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలా, నీళ్ల ట్యాంకులు కడిగించాలా.. బోర్లు సానిటేషన్ చేయించాలి. గర్భవతులను పరీక్ష చెయ్యాలి. వాళ్లను దవాఖాన్ల చూపించాలె. బాలిం తలను దవాఖాన్లకు తీసుకుపోవాలి. ఇప్పుడు గవర్న రెంటు హాస్పిటల్‌కు ఎవరస్తున్నారండి. అందరూ ప్రైవేటుకు పోవట్టిరి? వీల్లేమో మన దగ్గరికి తోలుకు రమ్మంటారు. వీల్లేమో ఆ దవాఖాన్లకు రామంటరు. కలరా వచ్చినా మాకు పరేషాన్... వానకాలం వచ్చిందనుకో..." చెప్పుకు పోతుంది.

"పుష్పగారూ.... ముందు పోచయ్య గురించి చెప్పండి" అడిగింది అనిత.

"నల్లా పైపు పగిలిన సంగతి మా హెల్త్ అసిస్టెంటుకు చెప్పానండి. అతిసారకు మందుల్ని కూడా పంపించమని చెప్పాను. ఆయనే స్పందించలేదు. అసలు ఈ నెలలో ఒక్కసారి గూడా ఊరికి రాలేదు. వెళ్లి ఆయనింటి ముందే కూర్చోమని పోచయ్యకు చెప్పాను." ఫోన్ కట్ అయింది. అనిత రెండు మూడు సార్లు ట్రై చేసింది. మళ్లీ కలవలేదు.

"సారీ..ఫోన్ కట్టయింది. ఇప్పుడు మనం విషయంలోకి వద్దాం పోచయ్యకు నడవడం కూడా రాదు. భూమి జాగాలేదు. అయినా ఈ వ్యవస్థ మీద తిరుగులేని పోరాటం చేస్తున్నారు. తన అన్వేషణలో సత్యాన్ని కనుగొన్నాడా.... తప్పును పక్కవాడి మీదికి తేలిగ్గా తోసి చేతులు దులుపుకునే సమాజంలో పోచయ్య ఎంత వరకు పోరాడగలడు. తెలుసు కోవాలంటే కమాన్‌పూర్ హెల్త్ అసిస్టెంట్ జోసెఫ్ గారిని కలుసుకోవాలసిందే... ఇప్పుడొక స్మాల్ బ్రేక్"

అనిత మాయమైంది. ఈ సారి సెకన్లలోనే తిరిగి వచ్చింది.

'జోసెఫ్ గారు ఏదో మీటింగ్‌లో ఉన్నారట. వాట్సప్‌లో వాయిస్ రికార్డు పంపాడు. ఆయన ఏమంటాడో విందాం... అన్నది అనిత.

కొన్ని క్షణాల్లో వాయిస్ రికార్డు

"పైపు లీకయింది వాస్తవమే. నేను సెక్రెటరికి రోజూ చెబుతూనే ఉన్నా. నాకు నాలుగు ఊర్లు ఇన్‌చార్జీ ఇచ్చిండ్రు. ఎటు తిరుగాలే. మందులి య్యమంటే రేపు, మాపంటరు. పోచయ్యకు నేను ఫోన్ చేసి చెప్పిన. ఇదంతా ఆ పంచాయతి సెక్రెటరీ నిర్లక్ష్యమే వెళ్లి వాళ్లింటి ముందు కూసొమ్మని చెప్పిన. పోలియో చుక్కలు మేమే. మెదడు వాపుకు మేమే. అతిసారకు మేమే...పుడితె మేమే."

రికార్డు కట్ చేసి స్క్రీన్ మీదికి వచ్చింది అనిత.

"అదండి జోసెఫ్ గారి వాదన. పోచయ్య భార్య చావుకు సెక్రెటరీ కారణమంటాడు. ఇప్పుడు కమాన్‌పూర్ సెక్రటరీ రవిచంద్ర గారి నడిగితే

"ఎక్కడుంటారు..సర్పంచ్ ఇంటి ముంగట. ఏదీ దానికదే మన దగ్గరికి రాదు. అడగనిదే అమ్మ యినా అన్నం పెట్టదు. పెట్టినా కలిపి పెడుతది గాని నమిలి పెట్టదు. కొన్ని పనులు మనకు మనమే చేసుకోవాలెగానీ ఒకరి మీద..." ఫోన్ కట్ చేసింది అనిత. నవ్వుతూ! "ఇలాగే మాట్లాడితే భగవద్గీత మొత్తం చెప్పేట్టున్నాడు. మనం అసలు విషయంలోకి వద్దాం. ఇదంతా చూస్తుంటే మనకు రాజుగారి ఏడు చేపల కథ గుర్తుకొస్తుంది కదూ. ఏది ఏమయినా ఇప్పుడు పోచయ్య ఎక్కడున్నాడో తెలిసిపోయింది. సర్పంచ్ అంటే గ్రామానికి తండ్రిలాంటి వాడు. ఇక్కడైనా పోచయ్యకు న్యాయం జరుగుతుందో లేదో చూద్దాం. అంతకు ముందు స్మాల్ బ్రేక్" అంటూ తెరమూసింది.

సమస్య ఓ కొలిక్కి రావచ్చు. రవి చంద్ర గారిప్పుడు లైన్‌లో ఉన్నాడు. విషయమేంటో వారినే అడిగి తెలుసుకుందాం...” అన్నది అనిత.

కొన్ని క్షణాల తర్వాత ఫోన్ కనెక్ట్ అయింది.

“రవి చంద్రగారూ ... పోచయ్య భార్య మరణానికి కారణం మీరే అంటున్నారు. మీ ఆన్సర్.” అడిగింది అనిత.

“అంటరండీ ....అంటారు. అనకపోతే ఆశ్చర్యపడాలే గానీ, అంటే కాదు. నల్ల రాకున్నా సెక్రటరీ, ఇల్లు రాకున్నా సెక్రటరీ, ఫించను రాకున్నా సెక్రటరీ... బియ్యం రాకున్నా సెక్రటరీ, ఇంట్లో పిల్ల సచ్చినా సెక్రటరీ, పిల్లి సచ్చినా సెక్రటరీ...”

అంటుండగానే మధ్యలోనే ఆపేసింది అనిత. రవిచంద్ర గారూ మీరు ప్రజల సంక్షేమాన్ని చూడాల్సిన వాళ్లు. అంత నిర్లక్ష్యంగా ఉండొచ్చునా. మీ మూలంగా ఒక నిండు ప్రాణం పోయింది. ఒక కుటుంబం వీధిన పడింది.’ కోపంగా అన్నది అనిత.

నెమ్మదిగా అయినా సూటిగా ‘చూడమ్మా....వాకిట్లో పిల్లి సచ్చిపోతే ముక్కు మూసుకుని తలుపులు మూసుకుంటారు గానీ, తీసి దూరం పారెయ్యరు. సపాయి వచ్చే తియ్యాలె. ఇంటి ముందు మోరి మూసుకు పోయి కంపు గొట్టినా ముట్టరు పట్టరు. దానికీ సపాయి రావలసిందే. ఇల్లంతా ఊడ్చి ఇంటి ముందే చెత్త నింపుతారండీ... ఒక్కరికీ బాధ్యత ఉండదు.’

“రవి చంద్రగారూ... ఒకరికి బాధ్యత గుర్తు చేసే ముందు మీరు బాధ్యతగా ఉండాలి. పగిలిపోయిన పైపును మీరెందుకు రిపేర్ చేయించలేదు?” అడిగింది అనిత విసుగ్గా.

“నేను సర్పంచ్ గారికి రోజూ చెప్పిన్నండి. ఆయన జి.పి.లో తీర్మానం చేసి ఆ నిధులతో రిపేర్ చేయించాలె. ఆయన చెయ్యలేదు. అది ఆయన చేసే పని.దానికి నేనేం చేసేది.” అతడిమాటల్లో అసహనం.

“ఇంతకీ పోచయ్య, అతని పిల్లలు ఎక్కడున్నారు...”

“ఎక్కడుంటారు..సర్పంచ్ ఇంటి ముంగట. ఏదీ దానికదే మన దగ్గరికి రాదు. అడగనిదే అమ్మ యినా అన్నం పెట్టదు. పెట్టినా కలిపి పెడుతది గాని నమిలి పెట్టదు. కొన్ని పనులు మనకు మనమే చేసుకోవాలెగానీ ఒకరి మీద...” ఫోన్ కట్ చేసింది అనిత.

నవ్వుతూ! “ఇలాగే మాట్లాడితే భగవద్గీత మొత్తం చెప్పేట్టున్నాడు. మనం అసలు విషయంలోకి వద్దాం. ఇదంతా చూస్తుంటే మనకు రాజుగారి ఏడు చేపల కథ గుర్తుకొస్తుంది కదూ. ఏది ఏమయినా ఇప్పుడు పోచయ్య ఎక్కడున్నాడో తెలిసిపోయింది. సర్పంచ్ అంటే గ్రామానికి

“అనితా అనుకున్నదొకటి అయిందొకటి అన్నట్టుగా జరిగింది. పోచయ్యకు నిరాశే మిగిలింది. ఇంతకు ముందే పిల్లలతో ఏడుస్తూ వెళ్ళిపోయాడు.” అని బాధగా అన్నాడు.

“అసలేం జరిగింది వెంకన్నా ....పోచయ్య ఎక్కడికి వెళ్లాడు?’ అనిత అడిగింది. “తెలియదు అనితా...ట్రాక్టర్ కేజ్‌వీల్స్ ఎక్కడం వల్లనే పగిలిందని, కాంట్రాక్టర్ తప్పును ఊళ్లోని ట్రాక్టర్ యజమానిపైకి నెట్టగా అతడు డ్రైవర్ కారణమన్నాడు. కాలికి చీమ కుట్టడం వల్ల తాను బ్రేకు మీదినించి కాలెత్తానని, అందుకే నల్లా పైపు పగిలిందని డ్రైవర్ చీమ మీద తప్పును నెట్టాడు.”

తండ్రిలాంటి వాడు. ఇక్కడైనా పోచయ్యకు న్యాయం జరుగుతుందో లేదో చూద్దాం. అంతకు ముందు స్మాల్ బ్రేక్” అంటూ తెరమూసింది అనిత.మళ్లీ తెరతీసే వరకు ఆసక్తి. ఎవరూ కనురెప్ప మూయలేదు.

అనిత తెరతీస్తూనే, “ఇది సంక్షేమ రాజ్యం అయినా తాగడానికి నీళ్లు ఇవ్వలేని పరిస్థితి. తప్పు జరిగితే సరిదిద్దలేని పరిస్థితి. న్యాయం కోరితే చెప్పలేని పరిస్థితి. ఎక్కడుంది లోపం ఇదొక్క పోచయ్య సమస్యకాదు. మనందరి సమస్య. ఎప్పుడో ఒకప్పుడు ఏదో ఒక సందర్భంలో మనకు కూడా ఎదురయ్యే సమస్యనే.ఇప్పుడు కమాన్‌పూర్ గ్రామ సర్పంచ్ కొండల రావు మన స్టూడియోలోనే ఉన్నాడు. ఏం జరిగిందో అతడినే అడుగుదాం...” అనగానే స్క్రీన్ మారింది.

అనిత కొండల్ రావు ఇద్దరు కుర్చీలో కూర్చున్నారు. అనిత గొంతును సవర దీసుకుని “కొండల్ రావుగారూ ...చెప్పండి దీనికి కారణం మీరే అంటున్నారు సెక్రటరీ. మీరేమంటారు?” అడిగింది.

కొండల్ రావు వెటకారంగా నవ్వుతూ “నరంలేని నాలికండీ. ఏదైనా అంటారు. సర్పంచ్‌కు నెలనెలకు వేలకువేలు జీతాలు వస్తున్నాయా ఏంది? యాడికెళ్లి తెత్తం. గ్రామ పంచాయతిలో ఒక్కపైస లేదు. ఇప్పటికే నేను లక్షదాక ఖర్చుపెట్టిన. మొన్నటి నెల రెడ్డీలవాడకు పైపు పగిలింది. ఇట్లనే వాళ్ల ఇంటి ముందటనే కూసున్నారు. దేవుడా అనుకుంట జేబుల నుంచి పెట్టిన. కాపోల్లవాడకు నీళ్ల లేకుంటే వాళ్ల బిందెలు పట్టుకుని ఇంటి మీదికే వచ్చిండ్రు. దెబ్బకు చేతుల నుంచి డబ్బు పెట్టి బోరు వేయించిన...” చెబుతూ పోతున్నాడు కొండల్‌రావు. అతడి మాటలకు బ్రేక్ వేస్తూ “రెడ్డిలకు, కాపులకీ కాని మిగతావారికి చేయించరా....” అడిగింది.

ఉలిక్కిపాటుగా“ఆ...కాదండి....అందరికీ చేయించుడే... కాని, కొన్ని మా పరిధిలోకి ఉండవు. అవి మేము చెయ్యరాదు. చేసినా బిల్లురాయరాదు. రాసినా అదిరాదు. ఉదాహరణకు పోచయ్య పైపులైనే అది కాంట్రాక్టర్ బాధ్యత. ఆయన్నే గుత్త తీసుకున్నడు. యాడాదిదాక రిపేరులున్నా ఆయన్నే చూపించాలి. పగిలిన తెల్లారి నుంచే చేయించమని ఫోన్ జేత్తున్న అయిన వింటనే లేడు...”

“ఎందుకు? చేయించాల్సిన బాధ్యత ఆయనదేకదా...” అడిగింది అనిత.

“ఆయనదే. కాని ఆయన మాత్రం ఏం చేస్తాడండి. బోర్లు తవ్వేటోళ్లు పైపులైన్ వేసుకునేటోళ్లు జాగ్రత్తగ వేసుకోవాలి గదా.” ఊహు మనమాట వింటే గదా...’ చెబుతూ పోతున్నాడు కొండల్‌రావు. మధ్యలోనే ఆపింది అనిత.

“ఇంతకి పోచయ్య



ఎక్కడున్నాడండీ? ఆయనకు న్యాయం జరుగుతుందంటారా?”

కొండల్‌రావు నవ్వుతూ! “తప్పక జరుగు తుందండి. మేమంతా పోచయ్యకు న్యాయం జరిగే

వరకు పోరాడతాం. దీనికి బాధ్యుడు ఆ కాంట్రాక్టర్. వాడి ఇంటి ముందు ధర్నా చేయమని పోచయ్యను పంపాను.తోడుగా కొంతమంది మా పార్టీ కార్యకర్తలను కూడా పంపాను. కాంట్రాక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడాను. ఇప్పటికే మ్యాటర్ సెటిల్ అయి ఉంటుంది.” అన్నాడు.

“మీ దృష్టిలో పోచయ్య చేస్తున్న పోరాటం సరియైనదే అంటారా....?”

“వంద శాతం ...పోచయ్య తన కష్టమేదో తాను చేసుకుని తన బతుకేదో తాను బతికే వాడండి.. అలాంటివాడు ఇంత చైతన్యంతో పోరాడుతున్నాడంటే, అతడిని చూసి మనం ఎంతో నేర్చుకోవాల్సి ఉంది. అంతే కాదు, రేపు ఎక్కడ ఏ అన్యాయం జరిగినా పోచయ్యను స్ఫూర్తిగా తీసుకుని పోరాడాల్సి ఉంది. పోచయ్య విజయం సాధిస్తే కోట్ల మంది స్ఫూర్తి పొందుతారు. అతడు తప్పక విజయం సాధిస్తాడు.” చెప్పాడు కొండల్రావు.

“ధన్యవాదాలండి కొండల్రావుగారూ. మీరు స్టూడియోకు వచ్చి పోచయ్యకు మద్దతు తెలిపినందుకు...” ముగించింది అనిత.

కొండల్రావు లేచి నిలబడ్డాడు. స్క్రీను మారింది.

“ఇదండి సంగతి కొండల్రావు పోచయ్య పోరాటాన్ని కోట్ల మంది స్ఫూర్తిగా కొనియాడారు. ఇంతకి పోచయ్య గెలిచాడా లేదా...తెలుసుకునే ముందు చిన్న బ్రేక్.” అనిత అన్నది.

రెండు నిమిషాలు రకరకాల ప్రకటనలు. తర్వాత వచ్చింది అనిత, “ఇది ఓ సామాన్యుడి ఆరాటం.. అలుపెరగని పోరాటం. వెల్‌కం టూ చీమా చీమా ఎందుకు పుట్టావ్.... ఎన్నో ఉద్యమాలను చూశాం. ఎందరో యోధుల్ని చూశాం కానీ, పోచయ్య లాంటి...” అంటూ అనిత కాసేపు పోచయ్యను వచ్చీరాని భాషతో పొగిడింది.

“తర్వాత విషయానికి వస్తే కమాన్‌పూర్‌లో కాంట్రాక్టర్ ఇంటి ముందు ఏం జరిగిందో చూద్దాం. మా రిపోర్టర్ వెంకన్న అక్కడే ఉన్నాడు. ఏం జరిగిందో వెంకన్నను అడిగి తెలుసుకుందాం.” అన్నది. లైవ్‌లో మైక్ పట్టుకుని వెంకన్న కనిపించాడు.

“అనితా అనుకున్నదొకటి అయిందొకటి అన్నట్టుగా జరిగింది. పోచయ్యకు నిరాశే మిగిలింది. ఇంతకు ముందే పిల్లలతో ఏడుస్తూ వెళ్ళిపోయాడు.” అని బాధగా అన్నాడు.

“అసలేం జరిగింది వెంకన్నా ....పోచయ్య ఎక్కడికి వెళ్లాడు?’ అనిత అడిగింది. “తెలియదు అనితా...ట్రాక్టర్ కేజ్‌వీల్స్ ఎక్కడం వల్లనే పగిలిందని, కాంట్రాక్టర్ తప్పును ఊళ్లోని ట్రాక్టర్ యజమానిపైకి నెట్టగా అతడు డ్రైవర్ కారణమన్నాడు. కాలికి చీమ కుట్టడం వల్ల తాను బ్రేకు మీదినించి కాలెత్తానని, అందుకే నల్లపైపు పగిలిందని డ్రైవర్ చీమ మీద తప్పును నెట్టాడు.”

“వెంకన్నా ఎర్ర చీమ కారణమంటే గ్రామంలో జనం ఏమంటున్నారు.” “అనితా! అంతా నిజమే అంటున్నారు. కొందరు పోచయ్యను ఎగతాళి చేస్తున్నారు. చివరగా కన్‌క్లూజన్‌కు వచ్చింది. అనిత!”

“ఇదండిసంగతి...ఇప్పుడైనా నమ్ముతారా ....ఓ ఎర్రచీమ మనిషిని చంపిందని, చీమలా కష్టపడే ఓ మనిషి... చీమ చేతిలో బలైపోయింది. ఈ సమాజంలో ఓ చీమలా తేలికైన పోచయ్య... ఎందుకు పుట్టానా అని బాధపడుతూ ఇంట్లో రోదిస్తూ ఉంటాడు. ఇదండి

ఈ రోజు స్పెషల్ న్యూస్. హాట్ హాట్ న్యూస్‌తో మళ్లీ రేపు కలుద్దాం. అంతవరకు సెలవా మరి.” అనిత మాయమయింది. మరునాడు మాత్రం “ఆగని పోచయ్య పోరాటం... ఆర్డీవో ఆఫీసు ముందు దీక్ష” అని పెద్ద పెద్ద అక్షరాలతో పేపర్‌లో వచ్చింది. ✦

అంధుల ‘పుట్టినిల్లు’

అంధులకు అక్షరం ముక్క నేర్పితే అదో పెద్ద విజయం. బ్రెయిలీలో చదువు చెప్పడానికి చాలా విషయం ఉండాలి. అలాంటిది ఈ బడిలో అంధ విద్యార్థినులకు కేవలం చదువు చెప్పి బాధ్యత తీర్చుకోవడం లేదు. పెళ్లి బాధ్యతల్ని కూడా భుజానేసుకుని ఓ ఇంటి వాళ్లను చేస్తున్నారు. కన్నతల్లిలా అక్కున చేర్చుకుని అంధ విద్యార్థినులకు పుట్టినిల్లుగా మారింది అహ్మదాబాద్‌లోని అంధ కన్య ప్రకాశ్ గృహం (ఏకేపీజీ).

సరిగ్గా 60 ఏళ్ల క్రితం ఈ పాఠశాల నలుగురు విద్యార్థినులతో ప్రారంభమై ఇప్పుడు సుమారు 200 మంది విద్యార్థినుల జీవితాలకు సరైన బాటను వేసే పనిలో నిమగ్నమైంది. నీలకంఠ రాయ్ ఛత్రపతి అనే పెద్దాయన అప్పట్లో పదివేల రూపాయల్ని అందించి దీని అభివృద్ధికి ఊతం అందించాడు. అంధ విద్యార్థినుల స్వావలంబన కోసం ఉపాధి మార్గాలను చూపెడుతోంది ఏకేపీజీ. వారిలో మనోబలం ప్రోది చేసేలా ప్రత్యేక తరగతుల్ని నిర్వహిస్తోంది. యోగా, ధ్యానం వంటివి భాగం చేశారు. ఎన్నో వెక్కిరింపులు, అవమానాల మధ్య, రకరకాల నేపథ్యాల నుంచి వచ్చిన వారు ఇక్కడ సాంత్వన పొందడంతో పాటు భవిష్యత్ పై మంచి దృక్పథాన్ని ఏర్పరచుకుంటున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన ప్లేగ్రౌండ్, విభిన్న శైలి వసతి గదులు, తరగతి గదులు, వివిధ థీమ్స్‌లో పార్కుని, కట్టడాలను నిర్మించి పుస్తకాలకే పరిమితమైన బడిలా కాకుండా ఓ కొత్త లోకంగా మార్చివేసింది.

జీవనోపాధి.. జీవిత భాగస్వామి..

బ్రెయిలీలో పాఠాలను నేర్పడంతోనే పని పూర్తవదు. స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్‌లో శిక్షణనిస్తుంది. పోటీ పరీక్షల్లో పాల్గొనేలా స్ఫూర్తి నింపుతుంది. ఇక్కడ చదివిన వారెందరో తర్వాత టీచర్లుగా, బ్యాంకు ఉద్యోగులుగా, టెలిఫోన్ ఆపరేటర్లుగా మారారు. కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం కాకుండా వృత్తి శిక్షణను అందిస్తోంది ఏకేపీజీ. అలంకార వస్తువుల తయారీ, బ్యూటీకేర్, ఫిజియోథెరపీ, ఆక్యూపెజర్‌లో శిక్షణ ద్వారా ఉపాధి మార్గాలను చూపెడుతోంది. సంగీతంలోను శిక్షణనిప్పించి కళాకారులుగా తయారుచేస్తోంది.వంటకాలను నేర్పించి ఉత్పత్తుల్ని మార్కెట్ చేస్తోంది. విహారాలకు తిప్పి మానసిక ఉల్లాసాన్ని అందిస్తోంది. వాళ్లను కంటికి రెప్పలా చూసుకోవడంతోపాటు పెళ్లీడువారికి వివాహం చేసి ఓ ఇంటివాళ్లను చేస్తోంది.వివాహ ఖర్చులతో పాటు కొత్త జంట కాపురానికి కావాల్సిన వస్తువుల్ని అందించి కొత్త జీవితానికి తలుపులు తెరుస్తోంది. ఎందరో అంధ విద్యార్థినుల జీవితాలకు కొత్త చూపును కల్పిస్తోంది. ✦

'ఎన్.టి.ఆర్ నన్ను బతికించారు'

కృష్ణ కుమారి! అనగానే పొడుగాటి అజంతా శిల్పాన్ని పోలిన ఆకారం. చెంపకు చేరడేసి కళ్ళు. నవ్వితే నవరత్నాలు వొలికే అందమైన నవ్వు.. ఇవే గుర్తొస్తాయి. 'నవ్వితే నవరత్నాలు' చిత్రంతో తొలిసారిగా వెండితెరపై మెరిసి తనదైన ప్రత్యేకాభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసింది. తొలినాళ్లలో పలు తమిళ, కన్నడ సినిమాలు చేసినా... తెలుగు చిత్రసీమలో మంచి గుర్తింపును, ప్రేక్షకుల మదిలో సుస్థిర స్థానాన్ని పొందింది. 'భార్యాభర్తలు, వాగ్దానం, కులగోత్రాలు, గుడిగంటలు....' వంటి ఎవర్‌గ్రీన్ చిత్రాలను తన ఖాతాలో నమోదు చేసుకుంది. వివాహానంతరం రంగులైట్లకు దూరంగా ... కుటుంబానికే పరిమితమైపోయింది. తన సినీజ్ఞాపకాలను ఇలా పంచుకున్నారు.

అక్కినేనితో నటించిన ప్రతిచిత్రం నాకో తీపి జ్ఞాపకం. సెట్‌లో కుటుంబ వాతావరణం వుండేది. జోకులు..నవ్వులూ ..కేరింతలూ. ఒక్కోసారి పొట్ట చెక్కలయ్యేలా నవ్వించేవారు. మళ్ళీ వర్క్ విషయానికొస్తే హండ్రెడ్ పర్సంట్ సీరియస్‌గా ఉండేవారు. ఏ సన్నివేశంలో ఎలా నటించాలో, ఏ డైలాగుని ఎలా చెప్పాలో, ఎలా సిగ్గుపడాలో, ఎలా ప్రేమించాలో చెబుతుంటే అప్పట్లో ఇబ్బందిగా అనిపించేది గాని దాని విలువ తర్వాత తెలిసింది. అంతగా సాన పట్టబట్టే అన్నేళ్ళు మంచిపేరుతో కొనసాగగలిగాం.

❍ అన్నపూర్ణ బ్యానర్‌లో 'చదువుకున్న అమ్మాయిలు' చిత్రం తీస్తున్నారు. అందులో నేనూ సావిత్రిమ్మ, .ఇ.వి.సరోజ వుంగగ్గరం హీరోయిన్‌లం. ఈ విషయం ఎందుకు చెబుతున్నానంటే నాగేశ్వర రావు గారికి ఎంత మంచి జడ్జి మెంట్ వుండే దంటే సావిత్రి– శోభన్ బాబు పెళ్ళి చేసుకుంటారు. హీరోని ముందు సావిత్రి ప్రేమిస్తుంది. నేనూ ప్రేమిస్తాను. కానీ హీరో మాత్రం నన్నే ప్రేమిస్తాడు. స్నేహం కోసం సావిత్రి తన ప్రేమను త్యాగం చేస్తుంది. అప్పు డు తప్పనిసరి పరిస్థి తుల్లో అప్పుడప్పుడే అవకాశాల కోసం ఎదురు చూస్తున్న శోభన్ బాబుని చేసుకుంటుంది. ఇది హీరో గారికి నచ్చలేదు. అలాగని మధుసూదనరావు గారితో చెప్పే ధైర్యం లేదు. పైగా ఒకసారి సినిమా ప్రారంభమయ్యాక నిర్మాణ విషయాల్లో గానీ కథ కథనాల విషయాల్లో గాని వేలు పెట్టరు. అటువంటి సంప్రదాయాన్ని చాలా స్ట్రిక్టుగా ఫాలో అయ్యేవారు. సినిమా రిలీజయ్యింది. రాజేశ్వరరావు గారి మ్యూజిక్ ఇక చెప్పేదేముంది. పాటలన్నీ ఆణి ముత్యాలే అయినా సినిమా ఆశించిన విజయం సాధించలేదు. అంత గొప్ప జడ్జిమెంట్ అక్కినేనిది.

❍ అక్కినేని గారు నన్ను అమాయకురాలు అంటుండేవారు. బ్రతకనేర్చడం తెలీదు అని హెచ్చరించేవారు. నవ్వేసే దాన్ని. నాగేశ్వరరావు గారు మరీ ఆటపట్టిస్తుంటే అన్నపూర్ణమ్మగారు కల్పించుకొని "మరీ ఏడిపించకండీ! కృష్ణ

'అంతస్తులు' లో అక్కినేనితో..

జీవితమే బావుంటుంది. ఎప్పటికైనా బాగుండేది అమాయకులే"అనేది. చివరికి ఆ తల్లి మాటలే అక్షర సత్యాలయ్యాయి.

❍ ఒక్కపక్క అంజలీ దేవి, సావిత్రి, జమున, బి.సరోజ, రాజశ్రీ లాంటి నటీనటులు పోటీ వున్న నాకింతటి స్టార్‌డమ్ వచ్చిందంటే అందుకు ప్రధానమైన కారణం ఎన్.టి.రామారావుగారే అని చెప్పి తీరాలి. ఎన్.టి బ్యానరులో నా తొలి చిత్రం 'పిచ్చి పుల్లయ్య' చేశాను. నాగేశ్వరరావుగారితో పని చేస్తున్నప్పుడు ఉండే వాతావరణం పూర్తిగా భిన్నంగా ఉంటుంది. 'పిచ్చి పుల్లయ్య' చిత్ర దర్శకులు తాతినేని ప్రకాశ్‌రావుగారు అప్పటికే ఆయన అగ్ర దర్శకుడు నిర్మాత త్రివిక్రమ రావు. ఆయనో చిరుత పులి. ఇంకా పెద్దాయన (ఎన్.టి.ఆర్ ని అలాగే పిలుస్తాం) ఒక సింహం..సెట్‌లో బుద్ధిగా డైరెక్టరు సూచనల మేరకు చెప్పింది చెయ్యడమే మా డ్యూటీ. క్రమశిక్షణకు మారు పేరు ఎన్.టి రామారావుగారు. సాటి నటీనటులను తనతో సరిసమానంగా గౌరవించే మహోన్నతమైన వ్యక్తిత్వం ఆయనది. అయితే ఆ చిత్రం ఆశించిన విజయం సాధించలేదు.

❍ విక్టరీ మధుసూదనరావు గారి డైరెక్షన్‌లో హిట్ అయిన మా తొలి చిత్రం 'గుడి గంటలు'. చాలా పవర్‌ఫుల్ క్యారెక్టరు. జగ్గయ్య గారి కాంబినేషన్ లో కథ నా చుట్టూ తిరుగుతుంది. హ్యూమన్ ఎమోషన్స్ అన్నీ ఉన్నాయి. సూపర్ హిట్ అయింది. 'లక్షాధికారి' చిత్రం ఇదీ సూపర్ హిట్. బందిపోటు చిత్రం సూపర్ డూపర్ హిట్. ఎన్.టి.ఆర్ – కృష్ణకుమారి కాంబినేషన్ అంటే హండ్రెడ్ పర్సంట్ విజయవంతమవుతుందని ప్రేక్షకుల నమ్మకం. అలాగే 'స్త్రీ జన్మ, ఉమ్మడి కుటుంబం, వరకట్నం' ఇలా ఎన్నో సూపర్

'పిచ్చి పుల్లయ్య'లో ఎన్టీఆర్‌తో

హిట్ చిత్రాల్ని అందించాం.

❍ రెండు సార్లు ప్రమాదాల బారి నుండి తప్పించుకున్నాను. మొదటిది బందిపోటు చిత్రంలో గుర్రపు స్వారీ. ఆ సమయానికి ఎదురుగా నాలుగు మగ గుర్రాలున్నాయి. కాబట్టి నేనెక్కిన ఆడగుర్రం ఆగిపోయింది. లేకపోతే నా ప్రాణాలు నాకు దక్కేవి కావు. 'లక్షాధికారి' చిత్రం ఇది కూడా విక్టరీ గారే "దాచాలంటే దాగదులే. దాగుడు మూతలు చాలునులే. వలపుల సంకెల విడిచేదాకా వదలను వదలను వదలనులే " ఆపాట మహాబలిపురం రోడ్ బీచ్‌లో చిత్రీకరి స్తున్నారు. మామీద షాట్ చేస్తున్నారు. లైవ్లీగా ఉండాలని సముద్రంలోకి కొంత దూరం ధైర్యం చేసి వెళ్ళాం అంతే! పెద్ద కెరటం మమ్మల్ని కప్పేసింది. కారణజన్ముడు కాబట్టి ఆయన తొణక్కుండా బెణక్కుండా నా చెయ్యి అలాగే పట్టుకున్నాడు. అదే ఇంకెవరయినా అల్లంగావున్న వారైతే సముద్ర గర్భంలో కలిసిపోయే దాన్ని.

❍ కన్నడంలో రాజ్‌కుమార్, తెలుగులో ఎన్.టి.ఆర్, కాంతరావు గారితో చాలా విజయవంతమైన జానపద చిత్రాలు చేశాను. గుర్రపు స్వారీ..అంటే ఇష్టం. 'బందిపోటు, చిక్కడు దొరకడు, గురువుని మించిన శిష్యుడు, సింహాచల క్షేత్ర మహిమ...' ఇలా ఎన్నో చిత్రాలు చేశా. ఇదో సీజన్. కొన్ని చిత్రాలు నేను చేస్తే మరికొన్ని రాజశ్రీ చేసింది. ఎవరి చిత్రాలు వారు చేసేవారంగాని మా ఇద్దరి మధ్య పోటీ వుండేది. ఉన్నా అది హెల్దీ కాంపిటీషన్. అలాగే కృష్ణంరాజు తొలి చిత్రం 'చిలక – గోరింక'లో నేనే హీరోయిన్. మోసగాళ్లకు మోసగాడులో హరనాథ్ పక్కన నేనే హీరోయిన్. చిన్నా పెద్దా అనే భేదం వుండేది కాదు. ఎవరైనా హీరోనే కదా. కేవలం చేస్తున్నది నటనే గనుక అంతకంటే ఎక్కువ డీప్‌గా వెళ్ళేదాన్ని కాదు.

అలనాటి కథానాయికలతో...

❍ బహుశ 'వరకట్నం' చేస్తుండగా అనుకుంటా సడన్‌గా నిర్ణయం తీసుకున్నా. 1969 మార్చి 15వ తేది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఎడిటరైన అజయ్ మోహన్ ఖైతాన్‌ను పెళ్ళి చేసుకున్నాను. ఆయనకి నేను సినిమాల్లో నటించడం ఇష్టం లేదు. అందుకే నేను విరమించుకున్నాను. మాకో అమ్మాయి. పేరు దీపిక. అల్లుడు విక్రమ్. పారిశ్రామిక వేత్త. మనవడు పవన్. అందరం ఒకేచోట వుంటున్నాం. ఎనిమిదెకరాల ఎస్టేట్స్‌లో అయిదెకరాలు డెవలప్‌మెంటుకి ఇచ్చేశాం. మూడెకరాల్లో నేనూ మావారు, పాప, దీపిక, అక్క జానకి ఎవరిళ్లల్లో వారుంటున్నాం.

❍ నటిగా భానుమతి, సావిత్రి అంటే ఎక్కువ ఇష్టం. భానుమతితో కలిసి నటించాలన్న కోరిక 'అంతస్తులు' చిత్రంతో తీరింది. భానుమతి గారిలో స్వాభిమానం ఉంది గానీ అహంకారం లేదు. నిజానికి చాలా ప్రేమిస్తుంది. సావిత్రమ్మ ఒక దేవత. నటనలో గాని మనసులో గాని చేతికి ఎముక లేకుండా ఒకరికి సహాయం చెయ్యడంలో గాని ఆమెకి సాటి మరెవ్వరూ లేరు. అయితే చివరి రోజుల్లో చూడలేకపోయాను. భగవంతుడు ఎందుకిలాంటి శిక్షలు విధిస్తాడో...నిజం చెప్పాలంటే మహనటి సావిత్రి జీవితం భావితరాల హీరోయిన్లకు ఒక గొప్ప కనువిప్పు! ఆమె జీవితం నుంచి నేర్చుకోవాల్సినవి ఎన్నో ఉన్నాయి. రేపటి తరం నటీమణులకు అధ్యయన గ్రంథం సావిత్రి!

ఇమంది రామారావు

9010133844

యూట్యూబ్ @ 10

పదేళ్ల క్రితం షేరింగ్ వీడియో అప్‌లోడింగ్ అంటే తెలిసేది కాదు. కానీ ఇప్పుడు సెల్ ఫోన్‌తోనే వీడియోని అప్‌లోడ్ చేస్తున్నాం. షేరింగ్ చేస్తున్నాం. ఒకప్పుడు పాత వీడియోలు కావాలంటే చాలా కష్టపడితే అది ఎవరి దగ్గర ఉందో తెలుసుకొని వాళ్ల దగ్గరకు వెళ్లి ఆ వీడియోని తెచ్చుకోవడమో, చూడటమో చేసేవాళ్లం. ఇప్పుడు ఇంటర్నెట్ ఉంటే చాలు. ప్రతి ఒక్కటి యూట్యూబ్‌లో అప్‌లోడ్ అవుతున్నాయి. కాబట్టి చాలా సులభంగా...మనకు కావాల్సిన వీడియోని చూడొచ్చు. మనకు అంత అందుబాటులో వున్న యూట్యూబ్‌కి ఇప్పుడు పదేళ్లు.

అసలు ఈ యూట్యూబ్‌ని ఎవరు ఎప్పుడు కనిపెట్టారో చూద్దాం! ఒకసారి చాద్ హర్లీ, స్టీల్ చెన్ ... తమ డిన్నర్ పార్టీ వీడియోని మిత్రులతో షేర్ చేసుకోవాలనుకున్నారు. కానీ అందుకు వీలులేకపోయింది. ఇంటర్నెట్‌లో ఎక్కడా ఆ అవకాశం లేకపోవడంతో వాళ్లు తీవ్ర నిరాశకు లోనయ్యారు. ఆ నిరాశ నుంచే సరికొత్త ఆలోచన పుట్టింది. అదే వీడియో షేరింగ్ వెబ్‌సైట్‌ను ప్రారంభించాలని.

సరిగా అలాంటి ఆలోచనలే ఉన్న కరీమ్ 2004 నాటి ఘటనకు సంబంధించిన వీడియో క్లిపింగ్ కోసం ఆన్‌లైన్‌లో వెతికాడు. అతనికి నిరాశే ఎదురైంది. ఆ నిరాశ నుంచి వచ్చిన ఆలోచన వీడియో షేరింగ్ వెబ్‌సైట్.

చాద్ హర్లీ, స్టీవ్ చెన్, జావీద్ కరీమ్ ... కలిసి సృష్టించిన ప్రభంజనమే యూట్యూబ్. వెంచర్ ఫండెడ్ టెక్నాలజీ స్టేటస్ కింద ఈ వెబ్ సైట్‌ను ప్రారంభించారు. అందుకుగాను 2005–2006 సంవత్సరంలో ఓ సంస్థ 11.5 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టి వారికి సాయం చేసింది.

ఈ వెబ్‌సైట్‌ను ప్రారంభించాక ... అప్‌లోడ్ చేసిన తొలి వీడియో "మీ ఎట్ ది జూ". మొత్తం 18 సెకన్ల నిడివిగల ఈ వీడియో వ్యవస్థాపకులతో ఒకరైన జావీద్ కరీమ్ ... శాండీగో జూలో ఏనుగుల గుంపు వద్ద తీసుకున్న వీడియో. దీనిని జావెద్ యూజర్ నేమ్‌తో ఏప్రిల్ 23, 2005న సరిగ్గా రాత్రి 8.27 నిమిషాలకు అప్‌లోడ్ చేయడంతో యూట్యూబ్ ప్రారంభించి వారి కలను సాకారం చేసుకున్నారు. సరిగ్గా 10 సంవత్సరాలు నిండింది. ఈ వీడియోని ఇప్పటి వరకు 21,879,444 మంది చూశారంటే అతిశయోక్తి కాదు. ప్రస్తుతం యూట్యూబ్‌లో 100 గంటల డేటాతో కూడిన వీడియోని కూడా అప్‌లోడ్ చేయవచ్చు.

యూట్యూబ్ డొమైన్ నేమ్‌ను 2005 ఫిబ్రవరి 14న యాక్టివేట్ చేశారు. తిరుగులేని విజయాలు సాధిస్తూ రోజుకు 65 వేల కొత్త వీడియోలు అప్‌లోడ్ అవుతున్నట్లు యూట్యూబ్ అధికారికంగా ప్రకటించింది. ప్రతి క్షణం 60 గంటల నిడివి ఉన్న కొత్త వీడియోలు ఆ సైట్‌లో అప్‌లోడ్ అవుతున్నాయి. అందులో 3 వంతులు బయటి నుంచి వస్తున్నవే. 2007లో 80 కోట్ల మంది యూజర్లు యూట్యూబ్ ను ఉపయోగించారని లెక్క. గూగుల్, ఫేస్ బుక్ తరువాత అత్యధికంగా యూజర్లు సందర్శించే సైట్ యూట్యూబ్.

దీనిని గూగుల్ అక్టోబర్ 9, 2006న 1.65 బిలియన్ డాలర్లకు సొంతం చేసుకుంది. ఇప్పుడు కాలిఫోర్నియా కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తోంది. చాద్ హర్లీ సి.ఇ.ఒగా, స్టీవ్ చెన్ ఛీఫ్ టెక్నాలజీ అధికారిగా, జావీద్ కరీమ్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా వున్నారు.



- అనంతోజు మోహన్ కృష్ణ

ఫోన్: 8897765417

శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తి గాన రసం ఫణిః అన్నారు పెద్దలు. అంటే సంగీతానికి శిశువులు, పశువులు, సర్పాలు కూడా పరవశిస్తాయట. అలాంటి సంగీతానికి వాద్యం కూడా తోడైతే! ఆ అనుభూతిని మాటల్లో చెప్పలేం! మనకు తెలిసిన వాద్యాలు సాధారణంగా కచేరీలకు పరిమితమైనవి. కానీ నాదస్వరం మన సంస్కృతి సంప్రదాయాలతో ముడిపడి ఉంది. అలాగని కచేరీలకు పనికి రాదనటానికి లేదు. ఈ వాద్యం లేనిదే ... పెళ్ళికి నిండుదనం ... ఉత్సవాలకు ఉత్సాహం రాదు. ఇటు జీవితంలోని ముఖ్య ఘట్టాలకు సాక్షీభూతంగా నిలబడుతూ అటు శాస్త్రీయ సంగీత మాధుర్యాన్ని రుచి చూపిస్తూ భారతీయ జీవితంలో విడదీయలేని బంధాన్ని ఆవిష్కరిస్తున్న నాదస్వరం వాద్యాలను తయారుచేసే గ్రామం ఒకటుంది. ఆ వివరాలేంటో చూద్దాం.

నరసింగపిట్టై నాదస్వర నిలయం

నాదస్వరవాద్యాలను తయారు చేసి ప్రపంచానికి అందించే గ్రామమే నరసింగ పిట్టై. ఇది తమిళనాడులోని కుంభకోణం సమీపంలో వుంది. ఇక్కడ ఎన్నో తరాలుగా ఎంతో క్లిష్టమైన వాద్యాలను అందంగా మలుస్తున్నారు. కానీ నేటి తరం వారు మాత్రం లాభసాటిగా ఉండే ఇతర వృత్తులలోకి మరలి పోవటం వల్ల ఈ కళలు అంతరించి పోతున్నాయి.

ఒక చెక్క దుంగ పాటలు పాడేలా రూపు సంతరించుకోవటానికి చాలా రోజులు పడుతుంది. అది కూడా ఎంతో నైపుణ్యం ఉన్న చేతివృత్తి కళాకారుడి చేతిలో పడితేనే సాధ్యమౌతుంది. అలాంటిది నరసింగ పిట్టై గ్రామంలో నాలుగు కుటుంబాల వారు తమ స్వహస్తాలతో ఎంతో నేర్పుగా ఈ నాదస్వరాలను తయారు చేస్తున్నారు. వారి ఇంటి పరిసరాల్లో నాదస్వర తయారీకి కావల్సిన ముడిసరుకు మొత్తం కుప్పలుగా పోసి ఉంటుంది. ఆ పక్కనే వర్క్‌షాప్‌లు ఉంటాయి. అక్కడే కలపను ముక్కలుగా కోయటం, కావలసిన రూపానికి తేవడం, వాటిని క్రమంలో పేర్చి కావలసిన రంధ్రాలు చేయడం వంటి పనులు జరుగుతాయి. ఇదంతా ఎంతో అభ్యాసం చేస్తేనే సాధ్యమౌతుంది. నాదస్వర విద్వాంసులు ఎందరో ఇక్కడ తయారయ్యే నాద స్వరాల కోసం ఈ వర్క్ షాపుల వద్ద రోజుల తరబడి ఎదురు చూస్తూ ఉంటారంటే నమ్మశక్యం కాదు.

ఈ నాదస్వర తయారీ దారుల్లో నాల్గవ తరానికి చెందిన 53 ఏళ్ళ ఎన్.ఆర్ సెల్వరాజ్ ప్రతిరోజు ఉదయం పదిగంటలకు తన వర్క్‌షాపుకు చేరుకుంటారు. ఇద్దరు సహాయకులతో కలిసి... మంగళప్రదమైన సంగీతాన్ని పలికించే నాదస్వరాలను తయారు చేస్తుంటారు. నిజానికి ఈ వాద్యం మయవరం గ్రామానికి దగ్గరలోనే పుట్టిందంటారు. సెల్వరాజ్ ఆయన ముత్తాత గోవిందస్వామి ఆచారి ఆ విద్యను నేర్చుకోవటానికి అక్కడికి వెళ్ళారు. అలా ఈ కొత్త కళను నరసింగపిట్టై గ్రామానికి అందించింది మాత్రం ఆయనే. అయితే ప్రపంచానికి ఓ కొత్త వాద్యాన్ని అందించింది మాత్రం సెల్వరాజ్ తండ్రి రంగనాథన్ ఆచారి. 1955లో మూల వాద్యంలో చిన్న చిన్న మార్పులు చేయటం ద్వారా ఓ ప్రయోగం చేశారు. దాంతో సప్తస్వరాలు పలికించేలా ఓ కొత్త వాద్యం తయారైంది.

సంప్రదాయకంగా నాదస్వరంను అచ్చా మరమ్‌తో తయారు చేస్తారు. కొత్త కలపతో తయారు చేయటం సాధ్యం కాదు. కనీసం 75-100 సంవత్సరాల పాతదై ఉండాలి. కొత్త కట్టెలైతే వంగిపోయే ప్రమాదం ఉంది. అందుకే పాత ఇళ్లకు ఉపయోగించిన అడ్డ దూలాలు, స్తంబాలతో వీటిని తయారుచేస్తారు. కానీ ఈ చెక్కను రవాణా చేయటానికి అనేక సమస్యలను ఎదుర్కొనాల్సి వస్తుంది. చెక్‌పోస్ట్‌ల దగ్గర ఈ కలపకు రసీదు చూపాల్సి వస్తుంది. కానీ పాత కలపను అమ్మినట్లు రశీదులు ఎవరిస్తారు?

కలపను సాధించటంతోనే వీరి కష్టాలు ఆగిపోలేదు. ఒక్క వాద్యం రూపు సంతరించు కోవటానికి ముగ్గురు మనుషుల శ్రమ అవసరం. కలప పనివారు వంటి అన్ని ఖర్చులు పోను ఒక్కో వాద్యానికి 1000 నుంచి 1500 రూపాయల వరకు మిగులుతుందంటారు. ఇంత కష్టపడి చేసినా వీరి కళకు ప్రభుత్వం నుంచి ఎలాంటి గుర్తింపు లేదు.

సెల్వరాజ్ పెద్ద కుమారుడు సతీష్‌కు ఆటోమొబైల్స్ పట్ల మక్కువ. మొదట్లో టూరిస్ట్ వ్యాన్ నడపాలని దృఢంగా నిశ్చయించుకున్నప్పటికీ తన కుటుంబ పరంపరను కొనసాగించాలనే ఉద్దేశానికి వచ్చాడు. అయితే దీనితో పాటు టూరిస్ట్ వ్యాపారాన్ని... మరో వైపు వ్యవసాయం కూడా చేస్తానంటాడు సతీష్. ఇతను ఇవన్నీ తప్పనిసరిగా చేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే అతని తమ్ముడు ప్రకాష్ ఇంజనీరింగ్ చదువుతున్నాడు. పూర్తి స్థాయిలో ఈ వాద్య తయారీ వలన లభించే ఆదాయంతో కుటుంబ పోషణ సాధ్యం కాదు. ముందు తరాల నుంచి చేస్తున్న వాద్యాల తయారీ పనిని కొనసాగించటం వల్ల కడుపులు నిండవు కదా. సూటిగా చెప్పాలంటే ఈ ఆదాయం కలప కొనటానికే చాలదు.

ఇలాంటి పరిస్థితుల్లో వంశపారంపర్యంగా వస్తున్న వృత్తిని కొనసాగించాలా లేదా అన్న సందిగ్ధావస్థ శక్తివేల్ కుటుంబంలో కూడా తలెత్తింది. ఈ కుటుంబ ఏకైక వారసుడు శక్తివేల్ మనవడు శబరి. చదువులో చాలా చురుకైన వాడు శక్తివేల్ కుమారుడు సెంథిల్ కుమార్ తన పదిహేనవ ఏట నుంచే నాదస్వరం తయారు చేయటం మొదలు పెట్టాడు. శబరి సి.ఎన్.సి టెక్నాలజీ ఉపయోగించి నాదస్వరాన్ని ఆధునీకరించగలడని అతని గట్టి నమ్మకం. పాతపద్ధతిలో ఎక్కువమంది పనివారు కావాల్సి వచ్చేవారు. కానీ కానీ మోటరైజ్డ్ లేథ్ మెషీన్ వల్ల పని సులువుగా కావటంతో పాటు కొత్త తరాన్ని కూడా ఆకర్షిస్తోంది. దీని వల్ల ఈ కళను బతికించడం సాధ్యమవుతోంది.

ఈ చేతివృత్తి కళను కాపాడుతున్న నాలుగు కుటుంబాలకు అవార్డు లభించాలని సెల్వరాజ్ ఆశిస్తున్నారు. అంతేకాకుండా కలప అందుబాటు ధరలోకి తేవాలి. వృద్ధ చేతి వృత్తి కళాకారులకు పెన్షన్ సదుపాయం కూడా కల్పించాలంటారు ఆయన. తెర వెనుక ఉన్న ఈ కళాకారుల అంకిత భావం... సంగీతానికి వారు అందిస్తున్న సహకారం...చూసైనా కళను బతికించుకోవటానికైనా కళాకారులకు ప్రోత్సాహం ఇవ్వవలసిన కనీస బాధ్యత ప్రభుత్వంతోపాటు మనకూ ఉంది.

-సింహాద్రి నాగ శిరీష

చిరు దివ్వెలు

'బతుకు... బతకనివ్వు'ను దాటేశారు. 'ఎదుగు... ఎదగనివ్వు'ను ఒడిసి పట్టారు. ఏ వేదాంతం, సిద్ధాంతం గూడు కట్టుకోని వయసులోనే జీవిత పరమార్థాన్ని గుండె నింపుకున్నారు. సాటి మనిషి, తోటి మిత్రుడి భవితే ఈ నవ యువత చరిత అని చాటుతున్నారు. ఎదుటి వాళ్లని తమతో పాటు మెరుగైన జీవితానికి ప్రయాణం కట్టించిన వీరిది ఒక్కొక్కరిది ఒక్కో తరహా. చిరు ప్రయత్నాలతో పెనుమార్పుల్ని సృష్టిస్తున్నారు. తాము నేర్చుకున్నదాన్ని మరో నలుగురికీ పంచేవాళ్లు కొందరైతే, నైతిక వ్యాపారంతో లాభాల్ని పంచుతున్న వారు కొందరు.

ఓ బలమైన ఘటనో, ఓ బరువైన కాలమో కొందరి జీవితాల్ని మార్చేస్తుంది. సమాజ సేవకు ఉత్ప్రేరకంగా నిలుస్తుంది. అనూహ్య మార్పులూ బీజం నాటుతాయి. కానీ, పుట్టిన దగ్గర నుంచి అవే పరిస్థితుల్లో పెరిగేవారికి అదే జీవితం అవుతుంది. అంతా సరిగ్గానే ఉందనిపిస్తుంది. వారున్న దుస్థితి గురించి తెలుసుకునే లోపు జీవితం ఖర్చయిపోతుంది. పరిస్థితులకు లోబడి బతకడం, మార్పన్న మాటకు చోటులేకపోవడమనేది, మనిషికి బాధల్ని మరిపించే మతిమరుపు లాంటి మరో మంచి సర్దుబాటు. కానీ కొందరు అలా కాదు. చిన్నప్పుడే తమ పరిస్థితిపై పూర్తి అవగాహన వచ్చేస్తుంది. మార్పుపై బలమైన అభిప్రాయం కలుగుతుంది. తమ జీవితంలోని అంధకారాన్ని తరుముతూ సాటివారి చీకట్ల పనిపట్టేందుకు కాగడా పట్టుకుని తోవ చేసుకుంటూ పోతారు. ఆ కాగడా వెలుగులో మరికొందరు సరైన దారి పట్టేలా ప్రయాణాన్ని కొనసాగిస్తారు. అస్సాం కొండ ప్రాంత పిల్లల కోసం బడిని పైకి ఎక్కించిన ఉత్తమ్ టెరాన్, వేశ్యల గుండె లోతుల్లో ఇంకిపోయిన భావాలకు నాట్యంతో కొత్త భాషను అందించిన సోహ్నా చక్రవర్తి, మారుమూల గ్రామాలకు ఎకో వాక్స్ పేరిట అభివృద్ధి బాట వేసిన గౌరీ గోపాల్, రిక్షా కార్మికుల సంపాదనను రిఫ్రెష్ చేసిన ఇర్ఫాన్ ఆలం ఇలా తమతో పాటు మరికొందరికి సరికొత్త జీవితాలకు ప్రాణం పోస్తున్న నేటి తరం యువత ఎందరో. ఒక్కొక్కరిదీ ఒక్కో సవాలు, ఒక్కో పరిష్కారం. కొందరు తమలాంటి వారికి నీడనిచ్చేందుకు తమ గొడుగు చాటుకు లాక్కుంటే, కొందరు తోటివారికి తమ వెలుగును పంచుతున్నారు.

బడిని కొండపైకి ఎక్కించాడు

అస్సాంలోని మారుమూల కొండ ప్రాంతం పమోహి. చుట్టూ కొండలు, దట్టమైన అటవీ ప్రాంతంలో నిత్యావసరాలు అందుబాటు కష్టమే. వంట చెరుకును సేకరించి కుటుంబానికి సాయపడటం తప్ప చిన్నారులకు చదువు అనే మాట అక్కడ వినబడదు. ఎవరికైనా చదవు మీద ధ్యాస కలిగినా సుదూరంగా కొండల దిగువన ఎక్కడో ఉన్న బడికి చేరుకోవాలంటే ఓ సాహస యాత్రే చేయాలి. దట్టమైన అడవి, వాలు కొండ ప్రాంతాలకు తోడు క్వారీలు. ఎప్పుడు పేలుళ్లు జరుగుతాయో, ఏ రాళ్లు విరిగిపడతాయో తెలియని పరిస్థితి. ఇలాంటి పరిస్థితుల్లో స్థానిక గిరిజన పిల్లలకు విద్య అనేది మిథ్యే. ఎప్పటి నుంచో అభివృద్ధికి, చదువుకు ఆమడ దూరంలో ఉన్న ఆ పరిసరాల్లోనే ఉత్తమ్ టెరాన్ కష్టపడి చదువుకున్నాడు. గువాహటిలో డిగ్రీ అయ్యాక, ఉద్యోగం అంటూ నగరంలోనే స్థిరపడకుండా గ్రామానికి వెళ్లిపోయాడు. చిన్న పిల్లలకు

ఉత్తమ్ టెరాన్

తన ఇంట్లోనే చదువు చెప్పేందుకు సిద్ధమయ్యాడు. కేవలం నలుగురు విద్యార్థులతో 2003లో మొదలైనది, ఇప్పుడు పారిజాత పాఠశాలగా 500 మందికి పైగా విద్యార్థులతో, వారిలో సగం మంది బాలికలకు చదువు చెబుతోంది. సమీపం గ్రామాల్లోని పిల్లలంతా అక్కడే చదువుకుంటున్నారు. దూరాన ఉన్న కొండ ప్రాంతాలవారి కోసం స్థానిక మిత్రులతో మరో తొమ్మిది పారిజాత పాఠశాలలు నడుస్తున్నాయి. ఉత్తమ్ టెరాన్ గురించి విన్న విదేశీయులు విద్యను బోధించేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. మరికొందరు తమ వంతు సాయంగా డబ్బు, పుస్తకాలు, ఆట వస్తువులను, కంప్యూటర్లను అందిస్తున్నారు. పిల్లలకు ఉచిత భోజన వసతికి ఉదారంగా సహాయం చేస్తున్నారు.

తన గ్రామాన్ని 100 శాతం అక్షరాస్యత గల గ్రామంగా మార్చాలన్నదే ఉత్తమ్ టెరాన్ సంకల్పం. కళాశాలలో ఉన్నప్పుడే మిత్రులతో ఊ కలిసి గువాహటిలోని స్థానిక పేద పిల్లలకు చదువు చెప్పేవాడు ఉత్తమ్. ఆ అనుభవంతోనే తోటివారికి చదువు చెప్పేందుకు పూనుకున్న ఉత్తమ్‌కు తొలుత నిరాశే ఎదురైంది. గిరిజన ఆచారాల్ని బలంగా నమ్మే స్థానికులు వారి సంప్రదాయ రీతుల్ని నేర్పించడానికే ప్రాధాన్యతనిచ్చి చదువును అశ్రద్ధ చేశారు. బాల్య వివాహాలు, వరకట్నం, వివిధ భాషలతో సవాళ్లు ఎదురయ్యాయి. వాళ్లని ఒప్పించి ఉచితంగా చదువును అందించాడు. మిత్రులు కొంతమంది తోడై పాఠశాల పరిధి పెంచారు. కేవలం పుస్తకాల చదువే కాకుండా జీవన భృతికి పనికొచ్చే విధంగా వొకేషనల్ పాఠాలను ప్రవేశ పెట్టాడు. మూడు నెలల కోర్సును రూపొం దించి 18 నుంచి 30 ఏళ్ల మధ్య వయసు వారికి వివిధ కంప్యూటర్, చేతిపనులు వంటి వాటిలో శిక్షణనిప్పిస్తున్నాడు. పదో తరగతి తర్వాత 'లెర్నింగ్ ఫర్ ఎర్నింగ్' పేరిట ఆదాయాన్ని అందించే కోర్సులు అందిస్తున్నాడు. డిగ్రీ చదివినంత మాత్రాన ఉపాధ్యాయులు కాలేరని, చిన్నారుల మనసుల్ని అర్థం చేసుకుని, ఆట పాటలతో పాఠాలు చెప్పాలని అంటాడు. ప్రేమగా, ఓపిగ్గా, ఆకట్టుకునేలా, ప్రేరణనిచ్చేలా చదువు చెబితే వినని వారుండరని వివరిస్తాడు. పిల్లలు పూలతో సమానమని, వారికి మంచి భవితను అందిస్తే తన గ్రామం, ప్రాంతం పరిస్థితే మారిపోతుందని బలంగా నమ్మే ఉత్తమ్ టెరాన్‌ను చూసి మరికొందరు కొండ ప్రాంత పిల్లలకు చదువు చెప్పేందుకు సిద్ధమవుతున్నారు.

గాయపడ్డ హృదయాల భాష

బెంగాల్‌కు చెందిన సోఫియా చక్రవర్తి నాట్యంతో కొత్త భాషను సృష్టించింది. దగా పడ్డ, గాయపడ్డ హృదయాల భాషగా దాన్ని రూపొందించి వారి మనసులోని మాటను, భావాల్ని, ఆశల్ని నలుగురికీ చెప్పుకునేలా మార్చింది. నాట్యంతో గుండె గాయాలకు మందు వేస్తోంది. మహిళల అక్రమ రవాణాపై పోరాటమూ చేస్తోంది. విదేశాల్లో అంగీకరించిన డ్యాన్స్ మూవ్‌మెంట్ థెరపీని స్థానిక పరిస్థితులకు అనుకూలంగా మార్చి 'సంపూర్ణత' పేరిట ప్రత్యేక నృత్యాన్ని రూపొందించింది. దీనిని ఉపయోగిస్తూ వేశ్యల్లో, వారి కుటుంబాల్లో, అనాథల్లో, మానసిక రోగుల్లో మార్పును తీసుకువస్తోంది. వారి జీవితాల్లో కొత్త ఆశల్ని నింపుతూ మనో బలాన్ని అందిస్తోంది. వేశ్యల పిల్లలపై అదే ముద్ర పడకుండా ప్రయత్నిస్తోంది. డ్యాన్స్ మూవ్‌మెంట్ థెరపీ ద్వారా ఈ దగ్ధ హృదయాలకు ఉపశమనం కలుగుతోంది. ఎందరో వ్యభిచార కూపం నుంచి బయటపడి ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను వెతుకున్నారు. వారి పిల్లల్ని కాపాడుకున్నారు.

చిన్నతనంలో క్యేన్సర్ వల్ల ఆమె తల్లి మరణించింది. ఆ బాధను తట్టుకునేందుకు, బాధను వ్యక్తం చేసేందుకు సోఫియా నాట్యాన్ని ఆశ్రయించింది. నాట్యం వల్ల తనలో వచ్చిన మార్పును గమనించిన సోఫియా తన ప్రాంతంలో ఉన్న వేశ్యల జీవితాల మీద కూడా ప్రభావం కలిగించొచ్చని అర్థం చేసుకుంది. చుట్టుతా ఎన్నో దారుణాల్ని చూస్తున్న సోఫియా దగ్ధమవుతున్న జీవితాలను కాపాడేందుకు నాట్యాన్ని సాధనంగా ఎంచుకుంది. డ్యాన్స్ మూమెంట్ థెరపీపై పరిశోధన చేసి 'సంపూర్ణత' నాట్య శైలిని రూపొందించింది. ఇది బాధితులకు ఉపశమనం కలిగించడంతోపాటు వారి భావాల్ని, ఆశల్ని, ఆశయాల్ని కళ్లకు కడుతుంది. మనసులో గూడు గట్టుకుపోయిన విషాదాన్ని చేధిస్తూ, తమ భావాల్ని పంచుకునేందుకు చక్కటి భాషగా ఈ నాట్యం పనిచేస్తోంది. మూడేళ్లలో సుమారు 5 వేల మందికి, 4500 సెషన్ల ద్వారా ఉపశమనం లభించింది. ఈ నాట్యాన్ని నేర్చుకున్న వారిలో కొందరు తర్వాత వలంటీర్లగా మారి మరికొందరికి నేర్పారు. తొలుత కోలకతాలోని ఓ చిన్న సంరక్షణాలయంలో ఈ థెరపీకి బీజం పడింది. ఆ తర్వాత బెంగాల్ అంతా పాకిపోయింది. స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లోను ఈ నాట్యాన్ని నేర్పిస్తూ బాలికల్లోని అంతర్గత శక్తిని ప్రేరేపించి వారిని భావి నేతలుగా మారుస్తోంది.

తల్లికి వెలుగు

రాజస్థాన్‌లో అల్వార్‌కు చెందిన జ్యోతి యాదవ్‌ది మరో పోరాటం. ఏడో తరగతిలో ఉన్నప్పుడు జ్యోతి తండ్రి మరణించాడు. తన తల్లి ముకేశ్ దేవి కుదేలైపోయింది. భర్త మరణం తర్వాత ఆమె జీవితం అంధకారమైంది. దానిని నుంచి బయటపడవేసే బదులు చుట్టూ ఉన్న సమాజం ఆమె పరిస్థితిని దిగజార్చింది. ఉదయాన్నే లేచింది మొదలు ప్రతిచోట అపశకునం అంటూ అవమానించింది. గడప దాటకూడదనే గ్రామ కట్టుబాట్ల పేరుతో ఆమెను మానసికంగా

హింసించింది. ఆమెతో సరిగా మాట్లాడేవాళ్లు కాదు. ఏదో బరువన్నట్టు చూసేవాళ్లు. చావుకు ఎదురుచూడాల్సిందే తప్ప ఆమె జీవితంలో కొత్త వెలుగు ప్రసరించకుండా, మరిన్ని చీకట్లను మూఢ

జ్యోతి

అంబారీ అమ్మాడి

దేశ చరిత్ర, సంస్కృతిలో అంతర్లీనమైన జంతువు ఏనుగు. వాటి సంఖ్య క్రమక్రమంగా తగ్గిపోతోంది. అడవుల్ని మింగేస్తూ విస్తరిస్తున్న జనావాసాలు ఓ కారణమైతే, ఏనుగు దంతానికి ఉన్న విలువ మరో కారణం. ఏనుగు దంతంతో తయారు చేసే అలంకార వస్తువులకు అంతర్జాతీయంగా బాగా డిమాండ్ ఉంది. ఈ డిమాండే వాటి పాలిట మృత్యుపాశమైంది. ఏనుగు దంతాల కోసం స్మగ్లింగ్ మాఫియా ముఠాలు విశృంఖలంగా వేటాడుతున్నాయి. దీన్ని గుర్తించిన సోనియా అగర్వాల్ ఏనుగు దంతానికి ప్రత్యామ్నాయమైన ఎల్ఫ్ అనే పదార్థ వినియోగాన్ని వెలుగులోకి తెచ్చింది. ఖనిజాలతో తయారుచేసే ఈ పదార్థం 89 శాతం ఏనుగు దంతం లక్షణాన్ని, ధర్మాల్ని కలిగి ఉంటుంది. వ్యాపార కుటుంబం నుంచి వచ్చిన సోనియా అగర్వాల్ కూడా వ్యాపారంలో అడుగుపెట్టాలని నిర్ణయించింది. అయితే అది ఏదో రకంగా పర్యావరణానికి ఉపయోగపడేదిగా ఉండాలన్నది ఆమె ధ్యేయం. దాని కోసం ఎల్ఫ్‌ను సరిగ్గా ఉపయోగించుకుంది. ఏనుగు దంతానికి ప్రత్యామ్నాయంగా ఎల్ఫ్‌ను వాడేలా కళాకారులను ఒప్పిస్తోంది. ఆ విధంగా ఏనుగు దంతం వాడకం తగ్గితే డిమాండ్ లేక ఏనుగుల్ని వేటాడటం తగ్గుతుందనేది ఆమె వ్యూహం. ఇప్పటికే నలభై మంది కళాకారులు సోనియా స్థాపించిన వైట్‌నైఫ్ సంస్థతో చేతులు కలిపారు. వీరు ఏనుగు దంతం వాడకుండా ఎల్ఫ్‌ను వాడి షేర్వాణి గుండీలను, గృహాలంకరణాల్ని రూపొందిస్తున్నారు.

ఎల్ఫ్

ఆచారాలతో

సృష్టించింది. వీటన్నటినీ దాటుకుని తన మీద ఆధారపడిన కుటుంబాన్ని ఎలా నెట్టుకురావాలో తెలీని దుస్థితి, భర్త మరణం చేసిన లోటుతో తీవ్రంగా వేదన అనుభవించేది. జ్యోతి దగ్గర తన కన్నీటిని దాచుకుని మౌనంగా రోదించేది. రాత్రుళ్లు నిద్రించకుండా ఒంటరిగా బాధను రాతి గోడలకు, చీకటి నీడలకు పంచుకుంటున్న తల్లి పరిస్థితిని చూసి జ్యోతి విల్లవిల్లాడింది. ఓదార్చేవారు లేక ఆమె రోజురోజుకీ మరింత కుంగిపోవడాన్ని గమనించిన జ్యోతి తల్లికి ధైర్యాన్నిచ్చింది. దు:ఖంలో ఉన్న కుటుంబాలను వెర్రి ఆలోచనలతో మరింత విషాదంలోకి నెడుతున్న సమాజం తీరును నిరసిస్తూ తల్లి గౌరవం, అభిమానం కోసం పోరాటం చేసింది. తన నిరసన తెలియజేస్తూ గ్రామంలోని 200 ఇళ్లకు వెళ్లి తన తల్లి విషయంలో గ్రామస్తుల తీరును ప్రశ్నించింది. గ్రామ పెద్దలను నిలదీసింది. తమది ఒకింటి సమస్య కాదని, గ్రామంలో మరికొన్ని కుటుంబాల పరిస్థితి ఇదేనని తెలుసుకుని వారి పక్షాన కూడా ప్రచారం కొనసాగించింది. వితంతువులకు గౌరవప్రదమైన స్థానమిచ్చేలా కట్టుబాట్లను మార్చుకోవాలంటూ ఓ ఉద్యమమే నడిపింది. జ్యోతితో ఏకీభవిస్తూ మరికొందరు ప్రచారోద్యమంలో పాల్గొన్నారు. అందరినీ సంఘటితం చేసి వీధినాటకాలు, పాదయాత్రల ద్వారా మార్పు తెచ్చింది. ఎట్టకేలకు చుట్టుపక్కల వారి మనస్తత్వాలు మార్చుకున్నారు. కట్టుబాట్లను సరిచేసుకున్నారు. సాటి మహిళకు ఇవ్వాల్సిన గౌరవాన్ని చూపడం ప్రారంభించారు. ఇప్పుడు జ్యోతి తల్లితో పాటు మరికొందరు విధవలు అంగన్‌వాడీలుగా ఉద్యోగం చేయగలుగుతున్నారు. ఇది చిన్న విషయం కాదు. మహిళ నలుగురిలో మాట్లాడలేకుండా తొక్కిపట్టిన ఆచారాల్ని నిలువునా చీల్చిన పెద్ద విజయమిది ఆ ప్రాంతంలో. ఇప్పుడు జ్యోతి కేవలం తన ఇంటికి, గ్రామానికి, రాష్ట్రానికే పరిమితం కాకుండా దేశం మొత్తం వీధిబాలల హక్కులు, వితంతువుల స్వాలంబనపై ప్రచారోద్యమంలో పాల్గొంటోంది.

రిక్షా జీవి రిఫ్రెష్

బీహార్‌కు చెందిన ఇర్ఫాన్ ఆలంది మరో రకం దారి. చిన్నప్పటి నుంచి రిక్షాలో చక్కర్లు కొడుతూ, చుట్టుతా రిక్షా తొక్కే శ్రమజీవుల సాన్నిహిత్యంలో పెరిగిన ఆలం వారి శ్రమకు తగ్గ ఆదాయం అందడం లేదని భావించేవాడు. ట్యాక్సీలు, మోటార్లు పెరిగే సరికి వాటితో పోటీ పడలేక వెనుక బడిపోయిన తన చిన్ననాటి పెద్ద మిత్రుల పరిస్థితికి చలించిపోయాడు. కేవలం గమ్యానికి చేరిస్తే ఇచ్చే కష్టఫలానికి ఇంకా ఏదైనా జత కలిస్తే అదనపు ఆదాయం అందుతుందనే విషయాన్ని పట్టుకున్నాడు. విభిన్న ప్రయోగంతో తనతో పాటు రిక్షా కార్మికులు ఆదాయాన్ని పొందేలా చేశాడు. రిక్షాలో దిన పత్రికలు, మేగజీన్లను అద్దెకు పెట్టాడు. మ్యూజిక్, నైట్ లైటింగ్, రిఫ్రెష్‌మెంట్స్ వంటి అదనపు హంగుల్ని ఏర్పాటు చేసి కాస్త ఎక్కువ కూలీ అందుకునేలా చేశాడు. రిక్షాకు మోటార్లు బిగించి కష్టం తగ్గేలా చేశాడు. రిక్షాలను వాణిజ్య ప్రకటనలకు పక్కాగా ఉపయోగపడేలా రూపొందించి అదనపు ఆదాయాన్ని అందేలా చేశాడు. రిక్షా కార్మికుల కుటుంబాల అభివృద్ధికీ తోడ్పాటునిస్తున్నాడు. వారి పిల్లలకు ఉచిత విద్యను అందేలా చేస్తూ, మహిళలకు చేతి వృత్తుల్లో శిక్షణనిప్పిస్తున్నాడు. ఇప్పుడు ఈయన నేతృత్వంలోని సమ్మాన్ సంస్థలో 5 లక్షల రిక్షాలు రిజిష్టరై లక్షలాది మంది కార్మికులు సేవలు పొందుతున్నారు. అభివృద్ధి గమ్యం వైపు రిక్షా తొక్కించిన ఆలంను అందరూ రిక్షామ్యాన్ అని పిలుస్తున్నారు.

శస్త్రచికిత్స సారస్యం

ఇలా తమ పరిస్థితులపై విజయం సాధించి మరికొందరిని బయట పడేసిన యువత కొందరైతే.

తమకు అనుభవమైంది ఇతరులకు ఎదురవకూడదని ప్రయత్నించేవారు కొందరు. బెంగళూరుకు చెందిన అమిత్ నిట్‌లో ఎంబీయే పూర్తి చేశాడు. అతడి తండ్రికి ఓ రోజు గుండెనొప్పి వచ్చింది. తమకు తెలిసిన వైద్యులెవరూ లేకపోవడం, ఏ ఆస్పత్రిలో ఎటువంటి వైద్య సేవలు అందుతాయో తెలియకపోవడంతో చాలా ఇబ్బంది

సూక్ష్మంలో మోక్షం

అసలే సంబంధం లేనివారు, వ్యాపార ఆలోచనల్ని కలిగిన యువత సైతం సాటి మనిషి కష్టాల్ని తుడిచేందుకు నడుం బిగిస్తోంది. తమ వ్యాపార మెళకువలు మారుమూల గ్రామాల అభివృద్ధికి దోహదపడేలా నైతిక వ్యాపారాలతో ముందుకు వస్తున్నవారు ఉన్నారు. పెద్ద పెద్ద చదువులు చదివి, విదేశాల్లో చక్కటి అవకాశాల్ని వచ్చినా కాదనుకుని మురికి వాడలు, గ్రామాల్లో మార్పు కోసం పనిచేస్తున్నారు. గుజరాత్ మురికివాడలు, గ్రామాలకు చెందిన మహిళల స్వాలం బన కోసం సూక్ష్మ రుణాలను అందించ డంతో పాటు వారిచే వస్తువులను ఉత్పత్తి చేయి స్తోంది శీతల్ మెహతా వాల్ష్. వారి ఉత్ప త్తులకు మార్కెట్ను రూపొందించి అభివద్ధికి పాటుపడుతోంది.

ఆర్థిక అక్షరా స్యతను అందించడంతో పాటు పర్యావరణాను కూలమైన మరుగు దొడ్లు, కాలువలను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్స హిస్తోం ది.రిక్షా కార్మికు లకు కూడా రుణాలను అందించి వాయిదా ల రూపంలో సొంతంగా రిక్షా సమకూర్చుకునేలా ప్రోద్బలం అందిస్తోంది. అతి తక్కువ వడ్డీతో చిన్న మొత్తాల్లో రుణాల్ని అందించి నిలదొక్కుకునేలా చూస్తోంది.

పడ్డాడు. అనురాగ్ కుమార్‌ది ఇలాంటి పరిస్థితే. తన మేనల్లుడి గుండెలో రంధ్రం ఉందని తేలడంతో ఎక్కడ సరైన వైద్యం అందుతుందనే విషయం గురించి సమాచారం ఇచ్చేవాళ్లు లేరు. ఇంతగా ఇంటర్‌నెట్ అందుబాటులో ఉన్నా వివరాలు అంతంతమాత్రమే. ఏ తరహా వైద్య విధానం ఎక్కడ అందుబాటులో ఉంది, ఖర్చు ఎంత అవుతుంది, ఎంత మంది నిపుణులు ఉన్నారు తదితర వివరాలను తెలుసుకునేందుకు సరైన వేదిక లేదు. తమ పరిస్థితి వేరే వారికి ఎదురవకూడదని నిశ్చయించారు. తామే ఓ వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు సర్వే ప్రారంభించారు. మిత్రులు, మరికొందరి సాయంతో సర్జెరికా.కామ్ అనే వెబ్‌సైట్‌లో వివరాల్ని నమోదు చేయడం ప్రారంభించారు. కేవలం హృదయ సంబంధ చికిత్సల గురించే కాక శస్త్ర చికిత్సలన్నింటి వివరాల్ని అందించారు. మొత్తం 2000 చికిత్స పద్ధతులు, 500 మంది వైద్యులు, 850 ఆస్పత్రుల వివరాల్ని అందు బాటులోకి తెచ్చారు. కేవలం వివరాలే కాకుండా నిపుణులు సూచనలిచ్చేందుకు అవకాశం కల్పించారు. ఇంతకు ముందు చికిత్స చేయించు కున్నవారి అనుభవాలను ఇవ్వడంతో చాలా మందికి ఈ వెబ్‌సైట్ ఉపయోగపడుతోంది.

పచ్చటి నడక

వార్‌విక్ విశ్వవిద్యాలయం నుంచి ఫైనాన్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసిన గౌరీ గోపాల్ అగర్వాల్ డ్యూచే బ్యాంకులో అనలిస్ట్‌గా మంచి ఉద్యోగాన్ని సంపాదించింది. ఉద్యోగంలో భాగంగా ఆఫ్రికా దేశాల్లో తాను అవలంబించిన విధానాలు సత్ఫలితాల్ని ఇచ్చాయి భారత్ గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారానికి తన అనుభవం ఉపయోగించేందుకు సిద్ధపడింది. అందులో భాగంగానే ఉత్తర ప్రదేశ్‌లోని ఫరీదాబాద్‌కు సమీపంలోని శిరోహి గ్రామాన్ని సందర్శించింది. అక్కడి ప్రకృతి రమణీయతను ఆధారంగా చేసుకుని 'ఎకో వాక్స్' అనే వ్యాపారాన్ని ప్రారంభించింది. స్థానిక గ్రామస్తులను భాగస్వాములను చేసింది. గ్రామ అభివృద్ధికి తోడ్పాటును అందించింది. విద్యుత్ లేమితో వెనుకబ డిన ఆ ప్రాంత ంలో వెలుగులు నింపేందుకు స్థానికులతో సోలార్ లైటింగ్ వ్యవస్థను రూపొందించింది. స్వతహాగా వారికి వారే ఈ వ్యవస్థను ఉపయోగించేలా శిక్షణనిప్పించింది. ఈ ప్రయత్నం సఫలమవడంతో చుట్టుపక్కలి మరో 20 గ్రామాల్లో ఇదే తరహా విధానాన్ని అవలంబించి సోలార్ గ్రామాలుగా మార్చేందుకు చర్యలు చేపట్టింది.

ఇలా తమ ప్రత్యేకతలతో సమా జంలో మార్పు కోసం ప్రయత్నిస్తున్న యువత ఎందరో. పెద్ద పెద్ద లాభా ల్ని కాదనుకుని, జీవనో పాధిని పూర్తిగా వ్యాపార దృష్టితో కాక మానవతా కోణంలో ఆలోచిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. బాగా సంపాదించాక సమాజ సేవ అని కాకుండా, ఎదుగుతున్న క్రమంలోనే మరికొందరు జీవితాల్లో అభివృద్ధికి తపన పడు తున్నారు. పర్యా వరణం కోసం, తోటి ప్రాణుల కోసం, సాటి మనిషి కోసం చిన్నచిన్న ప్రయత్నాలతో అద్భుతమైన విజయాల్ని సాధిస్తున్నారు. వీరి ప్రయత్నాలు పెను మార్పులకు పునాదులుగా మారుతున్నాయి. వారి ఇంటి నుంచి మొదలైన మార్పు గ్రామాల్ని దాటి విస్తరించుకుంటూ మరెన్నో ప్రాంతాలను ప్రభావితం చేస్తున్నాయి. మార్పు ఎప్పుడూ ఒక్కరితోనే మొదలౌతుంది. చిరు ప్రయత్నాలే అమేయ మార్పుల్ని చేస్తాయనడానికి వీరి విజయ గాథలే సాక్ష్యం. ఓ మారుమూల గ్రామంలో బడి కట్టడం నుంచి కొన్ని వేల మంది ప్రభావితం చేసే పనుల దాకా భారీ ప్రణాళికలు, యంత్రాగాలు, సిబ్బంది, నిధులు లేనిదే మార్పు తేలేమన్న నిశ్చితాభిప్రాయం ఉన్నవారికి ఈ యువత విజయాలే సమాధానం. చిత్తశుద్ధి, సంకల్ప దీక్ష, తపన ఉండాలే గానీ పరిష్కారం ఎందుకు లభించదు?అన్న వీరి ప్రశ్నే స్ఫూర్తి మంత్రం. విశాలమైన సముద్రం కూడా తొలుత ఓ చిన్న నీటి బొట్టుతోనే మొదలవుతుంది.

అజయ్ కుమార్ వారాల
9502395077

నవ్వుల్ – పువ్వుల్

కాకి గోల

(అక్కడో రెండు కాకులు వాలాయి. వాటిని చూసిన ఇద్దరు మగువల మధ్య జరిగిన సంభాషణ)

సరిత: అది ఆడ కాకి, ఇది మగ కాకి తెలుసా?

హరిత: నీకెలా తెలుసు?

సరిత: అక్కడున్నదేమో చీరపైన వాలింది, ఇక్కడున్నది షర్ట్ పైన వాలింది.

బరువు



(డాక్టర్ వద్దకు పరుగుతో వచ్చాడు కవిరాజు)

కవిరాజు: డాక్టర్! రేపు సాయంత్రం ఆరు గంటలలోగా నేను కనీసం 20 కిలోల బరువు పెరగాలి.ఏవైనా మంచి మందులు చెప్పండి.

డాక్టర్: ఇదేంటి కవిగారూ! అందరు బరువు తగ్గడానికి మందుల కోసం వస్తారు. మీరు పెరగాలంటున్నారు?

కవిరాజు: శివం సంస్థవారు రేపు నాకు సన్మానం చేసి రూపాయి నాణేలతో తులాభారం చూస్తారట!

అగ్ని ప్రమాదం

(ఒక పెద్ద భవనం మంటల్లో ఆహుతైపోతున్నది. అప్పారావు అటుగా వెళ్తున్నాడు)

అప్పారావు: అయ్యో! ఆ భవనం అలా కాలిపోతుంటే చోద్యం చూస్తారేంటి? వెంటనే ఫైర్ స్టేషన్‌కి ఫోన్ చెయ్యండి.

పక్కన వ్యక్తి: ఆ కాలిపోయేది ఫైర్ స్టేషనే.

చూస్తూ

తండ్రి: సిగ్గులేని వెధవా! ఆ ఎదురింట్లో అనురాధను చూడు 95 శాతం మార్కులు తెచ్చుకుంది. నువ్వు దుమ్మొకొట్టావు.

కొడుకు: ఎందుకు పదిసార్లు అనురాధ.. అనురాధ ...అని జపం చేస్తావు. ఆ అనురాధను చూసి చూసి ఈ గతి పట్టాను!

స్టీల్ సామాను

లత: ఏమిటండీ సూట్‌కేస్ సర్దుకుంటున్నారు ఏదైనా క్యాంపునకు వెళ్తున్నారా అడిగింది.

భర్త: క్యాంపా! నా బొందా! స్టీల్ సామాన్లవాడిని నేను ఆఫీసు కి వెళ్లగానే రమ్మన్నావుగా. నా జాగ్రత్తలో నేనుండాలి కదా అని సర్దుకుంటున్నా.

కొంటె జవాబు

ఆలస్యం అమృతం విషమంటే?
త్వరగా ప్రేమించు అని,
మరి నిదానమే ప్రధానమంటే?
కాస్త ఆలోచించు పెళ్ళి చేసుకో అని.

ఏదో ఒకటి



(ఏడేళ్ళ వాసవి సీరియస్‌గా బొమ్మ గీస్తోంది)

నాన్న: ఏంచేస్తున్నావురా ?

వాసవి: నీ బొమ్మ వేస్తున్నా నాన్న.

నాన్న: అబ్బ గుడ్.

(కాసేపటికి)

వాసవి: బొమ్మ బాగా రావట్లేదు నాన్న.

నాన్న: సరేలే వదిలేయ్.

వాసవి: పోనీ తోక పెట్టేసి కోతి అని కింద రాసేయనా?

నాన్న: ??????!!!!!!

లింగం మావా మజాకా

మొదటిసారి కీబోర్డు చూసి లింగం మామ ఏమనుకున్నాడు?

తారుమారుగా ఉన్న అక్షరాలను సరిచేయాలనుకున్నాడు.

బస్ పాస్ ఉన్నా లింగం మామ టికెట్ ఎందుకు కొన్నాడు?

కండెక్టర్‌ను ఏప్రిల్ ఫూల్ చేద్దామని.

లింగం మామ తల ఎందుకు బొప్పి కట్టింది?

గోడ మీద వాలిన దోమలను రాయితో కొడుతుంటే, అతడి స్నేహితుడు బుర్ర ఉపయోగించమని చెప్పినందుకు.

జాతి కథల ఖజానా జిజ్ఞాసులకు నజరానా

చిన్నకథల్లో ఎన్నదగిన తెలుగు రచయితలు ఎందరో! అయితే నవలల వలె కథలు ఒకే చోట దొరకవు. వేర్వేరు కథకుల రచనలు ఏకబిగిని చదివే అవకాశం వుండదు. అభ్యుదయ రచయితల సంఘం. గుంటూరు జిల్లా ప్రచురించిన కథా సంపుటాలు ఆ లోటు కొంత వరకూ తీరుస్తాయి. ఉద్యమ స్థాయిలో కథా సంకలనాల ముద్రణ చేపట్టినట్టు అరసం ప్రధాన కార్యదర్శి వల్లూరు శివ ప్రసాద్ తమ 'ముందు మాట'లో పేర్కొన్నారు.

ఈ తరం కోసం కథా స్రవంతి పేరిట వెలువడిన ఈ ప్యాకేజీలో మొత్తం పది సంపుటాలున్నాయి. ఒక్కొక్కదాని వెల రు.50 చొప్పున మొత్తం అయిదు వందలకు పది మంది జాతి కథకుల ఎంపిక చేసిన రచనలు ఒక్క సారిగా అందుకోవడం మంచి అనుభవం. మొత్తం సెట్టు రు.500. కథా రచయితల ఎంపికలోనూ కాలాన్ని, ప్రాంతాన్ని, తరాన్ని, స్వరాన్ని స్పష్టంగా గమనంలోకి తీసుకోవడం వల్లనూ, ఇద్దరు రచయిత్రులకు కూడా చోటు కల్పించడం వల్లనూ వైవిధ్యానికి అవకాశం కలిగింది.

కొడవటిగంటి కుటుంబరావు కథలు ఆయన మొత్తం సంపుటాల సంపాదకులలో ఒకరైన కృష్ణాబాయి అందించారు. కొకు విశిష్టత, శైలి గురించి స్థూలంగా ముందు మాట రాశారు. ఇందులో మొత్తం పదమూడు కథలున్నాయి. ఫోర్త్ డెమెన్షన్ అనే మొదటి కథే సాహిత్యం సైన్స్ గురించిన చర్చతో మొదలై రచయిత ఆత్మకథనంలో ఆవేదనతో ముగుస్తుంది. తన మేనత్త కూతురు వరసైన ఇందిరను మరెవరో పెళ్లి చేసుకుంటుంటే సహించలేకపోవడమూ, తర్వాత యువతిగా చూలింతగా బాలింతగా ఆమె అభిమానంగా వచ్చినప్పుడల్లా చీదరించుకోవడమూ చివరకామె ప్రసవ సమయంలో ప్రాణం పోగొట్టుకోవడం ఒక విషాద జ్ఞాపకమై మిగిలిపోవడమూ ఇందులో ఇతివృత్తం. తను కర్మ సిద్ధాంతాన్ని నమ్మను గాని ఇందులో హృదయాన్ని పిండేసేదేదో వుందంటాడు రచయిత. అదే ఫోర్త్ డైమెన్షన్. ఇంకా ఈ సంపుటిలో నాటి అగ్రవర్ణాల ఛాందసాలు, స్వార్థపరుల విన్యాసాలు, మధ్యతరగతి



మల్లగుల్లాలూ, ఇన్నిటి మధ్యనా మహిళల కష్టాలూ ఇష్టాలూ అన్నీ చెబుతాడు.

చాగంటి సోమయాజులు కథలను డా॥చాగంటి తులసి సంపుటీకరించారు. బొండుమల్లెలు, ఎందుకు పారేస్తాను నాన్నా, కుంకుడాకు, బూర్జువా కుక్క, ఎంపు, వాయులీనం వంటి ఆయన ప్రసిద్ధ కథలతో సహా మొత్తం 16 వున్నాయి. కుమార్తెగా ఆయన జీవితాన్ని, రచయిత్రిగా ఆయన సాహిత్య శిల్పాన్ని ఎరిగిన తులసి కొన్నికథలను వివరిస్తూ ఆయన వ్యక్తిత్వాన్ని శైలిని రాశారు. పెద్దిభొట్ల సుబ్బరామయ్య కథలు ప్రసిద్ధ విమర్శకులు డా॥రాచపాళెం చంద్రశేఖర రెడ్డి వెలువరించారు. తన ముందుమాటలో ఆయన కథల వివరాలు విశేషాలు ఎరుకపరిచారు. స్వాతంత్ర్యానంతర కాలంలో మధ్య తరగతి జీవుల వేదనలుగా ఎక్కువ కథలు వున్నట్టు కనిపిస్తుంది. కళ్లజోడు, అలజడి కథలు ఈ కోవకు చెందినవే. దీంతో పాటు ఓ హెన్రీ, చెహోవ్ శైలులను వివరించి పెద్దిభొట్ల చెహోవ్ మార్గాన్ని చేపట్టినట్టు చెబుతారు. ఇందులోని ప్రసిద్ధమైన నీళ్లు కథ లేకపోవడం లోటే.

మానవీయ మార్దవానికి మారుపేరైన మధురాంతకం రాజారాం, మార్క్సిస్టు దృక్పథం జీర్ణించుకున్న కేతు విశ్వనాథరెడ్డి కథలను రాయలసీమ కథలుగా అభివర్ణించారు సంపాదకులు. కేతు కథల సంపాదకుడు సింగమనేని నారాయణ మొదటి వాక్యమే అది. కేతును ఆధునిక కథకుడుగా మార్క్సిస్టు కథకుడుగా ఆయన కథలు నిరూపిస్తాయని అభిప్రాయపడ్డారు. స్త్రీల వ్యక్తిత్వాన్ని, ఔన్నత్యాన్ని ఆయనెంత బాగా చిత్రించిందీ ప్రత్యేకంగా చెప్పారు. నమ్ముకున్న నేల, అమ్మవారి నవ్వు, దూరం, రెక్కలు, పీర్ల సావిడి వంటి మొత్తం 12 కథలున్నాయి. మధురాంతకం కథల సంపాదకుడు ఆర్.ఎం.ఉమామహేశ్వరరావు. చిత్తూరు జిల్లా పల్లెపట్టుల నేపథ్యంలో కథలు సాహిత్యం తప్ప అన్యమెరుగని అచ్చమైన అయ్యవారిగా ఆయనను అభివర్ణించి తామంతా ఆయన మరో రూపాలమేనని చెప్పేశారు. ఇదేనా రావడం అని పలకరించినంత సహజంగా కృత్రిమమైన మెరుపులూ కుదుపులూ లేకుండా సాగే మధురాంతకం శైలిని కళ్లకు కట్టారు. మూడు వందల కథల్లోంచి ఏడు ఇచ్చారు.

అల్లం శేషగిరిరావు వేట కథలు ఆరు నవ్య సంపాదకులు ఎన్.జగన్నాథశర్మ ఎంపిక చేశారు. ఒక జంతువును మరొక జంతువు వేటాడటం దాన్ని చంపి తినడం మృగధర్మం. తప్పు లేదు. అదే ఒక మనిషిని మరొక మనిషి వేటాడటం లేదంటే అతన్ని దోచేయడం ఇదెక్కడి ధర్మం? మనుషులను జంతువుల కన్నా హీనంగా చూసే రాజవంశీకులూ కుబేరుల మృగయావినోదంలో విషాదం ఏమిటో ఈ కథలు మనకు చెబుతాయి. ఈ కథలు శబ్దాలను అక్షరీకరిస్తాయనీ, నిశ్శబ్దాన్ని దృశ్యీకరిస్తాయని శర్మ చెప్పింది అక్షర సత్యం.

ఇక స్త్రీ వాదాన్ని తాత్విక శక్తిగా నిల్పిన వ్యక్తిగా ఓల్గాను అభివర్ణిస్తూ డా.కె.శ్రీదేవి పది కథలు ఎంపిక చేశారు. ఇందులో చాలా భాగం పరిచితమైనవే. వాటిలోని స్త్రీ కోణాన్ని సమాజంలో ద్వంద్వ ప్రమాణాలపై సంధించిన ప్రశ్నలనూ ముందుమాటలో తెలియజేయడం బాగుంది. మరో రచయిత్రి పి.సత్యవతి కథల కూర్పరి కె.ఎన్.మల్లీశ్వరి. వివక్షలను విశ్లేషించడమే గాక సూపర్ మామ్ సింద్రోమ్ వంటి కథల్లో తల్లుల తాపత్రయాలను కూడా కళ్లకు కట్టిన సత్యవతి శైలిని సోదాహరణంగా చెప్పారు.

అల్లం రాజయ్య కథల సంపాదకుడు

డా॥ముక్తవరం పార్థసారథి సీనియర్ రచయితే. ఈ కథలకు లోగడ డా॥హరగోపాల్ రాసిన ముందుమాటలో భాగాలను ఇచ్చి డికెన్స్‌లాగా రాజయ్య రచనలు కూడా చదవడానికన్నా వినడానికి బాగుంటాయని ముక్తవరం వ్యాఖ్యానించారు. తెలుగులో ఈ కథలను మరెవరితో పోల్చలేమంటూ వాటిని బేరీజు వేయగల రాజకీయ పరిజ్ఞానం నేపథ్యం తనకు లేవన్నారు. మనిషి లోపలి విధ్వంసం భరించలేనంత విషాదం నిండిన హారర్.. బురద కథ ఆయనకు రచనాశిల్పంపై వున్న పట్టుకు నిదర్శనమన్నారు. ఇందులో మొత్తం 12 కథలున్నాయి.

కొలకలూరి ఇనాక్ కథల సంపాదకుడు ప్రొ॥మేడిపల్లి రవికుమార్ ఈ కథలన్నీ కుల పీడనతోనూ ఆర్థిక అంశాలతో ముడిపడి వున్నాయన్నారు. సామాజిక నేపథ్యంలో దేశీయంగా వున్న కుల స్వభావాన్ని చెప్పడం వీటి ప్రత్యేకత అంటూ తల లేనోడు కథలో మంగలి నాగలింగం ఎలా వ్యసనాలకు లోనై వున్న కాస్త భూమి పోగొట్టుకున్నది వివరించారు. కట్టడి కథలో మాదిగ కులం ఉప కులాల సంస్కృతిని వివరించడం, సూర్యుడు తలెత్తాడులో ధన మదాంధులకు బలైన రాముడు అగ్గిపుల్లతో తీర్పు చెప్పడం, పెత్తందార్ల అమానుషం ఈనాటికి ఎలా సాగేది చెప్పే అస్పృశ్య గంగ తదితర కథలు తొమ్మిది ఇందులో వున్నాయి. మొత్తంపైన వీటిని చదవడం మంచి అనుభవం. అరసం బాధ్యులకు అభినందన.

-తెలకపల్లి రవి



నిశ్శబ్దం బద్దలు

నిశీధిని పాలిస్తోన్న నిశ్శబ్దం బద్దలు కావాలంటే గుండె లోతులోకి సూటిగా దూసుకువెళ్ళే ప్రశ్న కావాలి. ఒకటి చాలదు. ప్రశ్నల పరంపర కావాలి. కుల, మత దురహంకారంతో సమాజ పురోభివృద్ధిని నిర్దాక్షిణ్యంగా అణచివేసి, సాటి మనుషులను పశువులకన్నా హీనంగా మార్చివేసిన కుట్ర సమూలంగా బహిర్గతం కావాలంటే నిజాన్ని నిగ్గదీసి అడిగే గుండె ధైర్యం కావాలి. సి.వి (చిత్తజల్లు వరహాలరావు) రచనల్లో ఒకటైన 'నరబలి' చదివితే ఆ రెండూ పాఠకులకూ ఇట్టే వంటబడతాయి. సనాతన వాదుల వితర్క, కుతర్కాలకు సూటైన సమాధానాలు స్పష్టమౌతున్నాయి. ఒకవైపు తరాల తరబడి సాగిన దురహంకారపు దుష్ట సామాజిక నీతిని కళ్లెదుట ఆవిష్కరిస్తూనే వాటిపై తిరుగుబాటు బావుటా ఎగురవేస్తుంది 'నరబలి'! ప్రధానంగా ఇద్దరి మధ్య సాగే వాదం దీనిలో ప్రధానం. ఒకరు వేనుడు, అంగరాజు, హేతువాది, నాస్తికుడు. మరొకరు గౌతముడు, ఆర్య రుషి, సనాతన వర్ణాశ్రమ ధర్మాన్ని నిలబెట్టడమే జీవితాదర్శంగా ఎంచుకున్న వాడు. వీరి మధ్య సాగే వాదోపవాదాలే ఈ కావ్యం! వాదంలో గెలవలేనప్పుడు, ఓటమి తప్పదని తేలినప్పుడు సత్యం గొంతును నిర్దాక్షిణ్యంగా నొక్కివేసే తరతరాల కుట్ర కూడా ఎప్పటికప్పుడు తలెత్తుతూనే ఉంటుంది. చార్వాకుడి నుండి శంభూకుడి వరకు చేసిన విధ్వంసకాండనే మళ్లీ ఆశ్రయిస్తుంది. ఇక్కడ కూడా అంతే, తమ దారికి రాడని తేలిన వేనుడిని అతని కుమారుని చేతనే ఆర్య రుషులు హత్య చేయిస్తారు. అదే విజయమని విర్రవీగుతారు. అయితే, కాలం అక్కడితే ఆగుతుందా! కచ్చితంగా ఆగదు. ఒక వీరుని మరణం... వేలాది వీరుల జన్మకు పునాది అవుతుంది. ఒక ఆలోచనను తుంచి వేస్తే వేల ఆలోచనలు ప్రభవించి తిరుగుబాటవుతాయి. చరిత్ర చెప్పిన సత్యమది. 'నా పుత్రుని రక్తం మడుగుల్లోంచి... కొత్త వేనులు ప్రభవిస్తారు. అతడు ప్రారంభించిన మహోద్యమాన్ని విశ్వవ్యాప్తం చేస్తారు. మానవుల్ని పశువులుగా పరిగణించే ఈ దుర్మార్గ వ్యవస్థను తుడిచిపెడ్తారు' అన్న వేనుడి తల్లి సునీధ ముగింపు వ్యాఖ్యలతో ఈ కావ్యం ముగుస్తుంది. అయితే, సునీధ వ్యక్తం



నరబలి, సి.వి,
పేజీలు: 120,
ధర : రూ 75/-,
ప్రతులకు: ప్రజాశక్తి బుక్‌హౌస్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అన్ని బ్రాంచీలు. ఫోన్: 27660013.

చేసిన ఆ ఆకాంక్ష ఇంకా నెరవేరాల్సే ఉంది. వివక్ష, అంతరాలతో నిండిన ఈ సమాజాన్ని సమూలంగా మార్చాల్సిన కృషి ఇంకా జరగాల్సే ఉంది. 'మానవ మస్తిష్కంలో హేతువాద జ్వాలను రగిల్చి, భీకర చిత్రహింసకి గురిచేయబడ్డ భారతీయ చార్వాకులకు, దేశ దేశాల నాస్తికులకు' ఈ సంపుటాన్ని సి.వి అంకితం ఇచ్చారు. ఈ పుస్తకాన్ని ప్రజాశక్తి బుక్‌హౌస్ వెలువరించింది.

-వి. రాజగోపాల్

సన్మానాల్లో పదనిసలు

కొన్ని సందర్భాలు ఎన్నేళ్లైనా తీపి గురుతులుగా మిగిలిపోతాయి. అభిమానించే వ్యక్తులతో ఎదురయ్యే అరుదైన జ్ఞాపకాలు మరొకరితో పంచుకోవాలనేట్టుగా ఉంటాయి. కావలిలోని ఎస్వీ ఎస్సార్ కళాశాల నిర్వహించిన 'కల్చరల్ వీక్'లో భాగంగా సినీ దిగ్గజాలను, కళాకారులను సన్మానించేవారు. కార్యక్రమంలో సన్మానితులను ప్రేక్షకులు సమాధానాలు కోరడం ఒక భాగం. కొన్ని అభిమానాన్ని చాటితే, కొన్ని ఇబ్బందికరంగా మారతాయి. వాటికి తెలివిగా, సమయస్ఫూర్తితో సన్మానితులు ఇచ్చే సమాధానాలు ఆసక్తికరంగా ఉంటాయి.

-ప్రొ॥ కె. నాగరాజరావు

మీ ఊరి ఆడపడుచుని

-పాలువాయి భానుమతి

మా కళాశాలలో సాంస్కృతికోత్సవాల సందర్భంగా అప్పట్లో భానుమతి గారికి సన్మానం జరిగింది. సన్మానానికి సమాధానం చెప్పేందుకు భానుమతి గారు లేవగానే ప్రేక్షకుల నుంచి 'పాట పాడాలి' అనే కేకలు వినబడ్డాయి. అప్పుడు భానుమతి "నేను మీ ఊరి ఆడపడచును (ఆవిడ బంధువులు మా టౌన్‌లో ఉండేవారు.) మీరు నాకు సన్మానం చేశారు. మా బంధువులు ఈ నగరంలో ఉన్నందున నేను మీ ఊరికి ఆడపడచును. మీ ఆడపడుచును పాట పాడండి అని బలవంతం చేస్తారటయ్యా" అనే సరికి ప్రేక్షకులు నిశ్చేష్టులయ్యారు. క్షమించాలి ఆవిడ మాటకారితనానికి. ఆ తర్వాత నిశ్శబ్దం ఆవరించాక ఆవిడ ఒక గీతికలోని కొంత భాగం పాడి వినిపించారనుకోండి!

తంబురా ఉంది.. గొంతు ఉంది...

-చిత్తూరు వి. నాగయ్య



మరో సంవత్సరం చిత్తూరు వి. నాగయ్య గారిని సన్మానించాం. "నాగయ్యగారు అమితంగా దానధర్మాలు చేశారు. అందువలనే వారు ధనాన్ని దాచుకోలేకపోయారు." అని ఒక ప్రసంగీకుడు అన్నారు. కాసేపటి తర్వాత కార్యక్రమంలో నాగయ్య గారు "సర్వమంగళ సీతారామా" అనే పాటను తన భక్తి మధుర కంఠంతో పాడి వినిపించారు. తర్వాత ఆయన మాట్లాడుతూ "నా దానధర్మాల గురించి ఒకరు మాట్లాడారు. నిజమేననుకోండి అయితే నా చేతిలో తంబురా ఉంది. శ్రీరామ కీర్తనలు పాడేందుకు మంచి గొంతూ ఉంది. నేను నిరుపేద అవుతాననే భయం లేదు. తంబురా చేత పట్టుకొని వాయిస్తూ, శ్రీరామ కీర్తనలు పాడుతూ ఉంటే ఏ తల్లి అయినా ఇంత మాదాకబళం (భిక్ష) వేయకపోతుందా!" అని అన్నారు. అందరి కన్నులు చెమర్చాయి నాగయ్య గారి సమాధానానికి.

నాకు చేతనైన సమాధానమిదే

- ద్వారం వేంకట స్వామి నాయుడు

వయోలిన్‌పై మనోహర గానాలను వినిపించిన ద్వారం వేంకట స్వామి నాయుడు గారిని గురించి తెలియని ఆంధ్రులు బహుశా ఉండరేమో? వారు దురదృష్టవశాత్తు అంధులు. వారిని గౌరవించాక సన్మానితుల సమాధానం వంతు వచ్చింది. వారు తన చేతిలో ఫిడేల్‌తో నిలబడి "నాకు చేతనైన సమాధానం ఇదే. క్షమించండి" అంటూ ఆ ఫిడేలుపై "జో అచ్యుతానంద, జో జో ముకుందా! లాలి పరమానంద బాల గోవిందా" అనే పాటను వినిపించే సరికి ప్రేక్షకులమైన మాకు ఆశ్చర్యం కలిగింది. వారి సమయ స్ఫూర్తికి ఆనందపడ్డాం. సంగీత విద్యలో వారి నేర్పు ఓ మధురాను భూతిని మిగిల్చింది.

ఈ ఫొటోలో వున్న అమ్మాయి ఇవాళ పేద్ద హీరోయిన్. ఎవరో గుర్తుపట్టారా? లేదా? అయితే ఆ అమ్మాయికి కోపం వచ్చేస్తుంది. మిమ్మల్ని వదిలిపెట్ట బొమ్మాళి' అంటుంది. ఇప్పటికైనా గుర్తొచ్చిందా?

ఎవరోచ్

జవాబు
అనుష్క
షెట్టి

ఆ రెండు ఏవి?

ఈచిత్రంలో ఓ విచిత్ర జీవి ఉంది. అందులో మొత్తం రెండు జంతువుల శరీర భాగాలున్నాయి. అవి ఏవో గుర్తించి చెప్పండి.

జవాబు: బాతు, కుందేలు

ఏ ముక్క ఎక్కడ

మీకు పువ్వులు అంటే చాలా ఇష్టం కదా. మరి ఈ చిత్రంలో కొన్ని పువ్వులు ఇవ్వడం జరిగింది. అయితే వాటిని సగానికి కత్తిరించారు. మిగతా భాగాలు ఎక్కడ ఉన్నాయో గుర్తించి జత చేసేయండే.

పదాలు వెతుకుదాం

పిల్లలూ! ఇక్కడ 8 ప్రాణుల పేర్లు ఇంగ్లీషులో ఇచ్చాం. పైనున్న అక్షర సమూహంలో అవన్నీ వున్నాయి. అడ్డంగా, నిలువుగా, వంకరగా ఎలాగైనా వుండొచ్చు. వాటిని గుర్తించి సున్నా చుట్టండే.

B	L	J	D	U	C	K	F	X	J
E	U	K	Y	E	Y	A	Z	T	H
E	L	T	H	F	K	F	T	U	C
C	Y	E	T	K	C	X	F	R	D
Y	H	J	P	E	Y	Z	E	T	O
F	F	I	S	H	R	H	Y	L	G
H	C	X	J	K	A	F	Z	E	X
J	Y	H	A	F	J	N	L	H	E
O	W	L	Z	J	K	C	T	Y	H



- ☑ CAT
- ☐ DOG
- ☐ OWL
- ☐ TURTLE
- ☐ ELEPHANT
- ☐ DUCK
- ☐ FISH
- ☐ BUTTERFLY

గుర్రం నీళ్లు ఎలా తాగింది?

ఆ గుర్రం పేరు డూడూ. దాని మెడకు 20 మీటర్ల పొడవాటి తాడు కట్టి వుంది. నీళ్లేమో 30 మీటర్ల దూరంలో వున్నాయి. కానీ డూడూ నీళ్లు తాగేసింది? ఎలా?

జవాబు: ఎలాగంటే... దూడూ మెడకు కట్టిన తాడు రెండవ కొసను దేనికీ కట్టలేదు. అందువల్ల అది హాయిగా ఎంత దూరమైనా వెళ్లగలదు.

ఎన్ని చిత్రాలున్నాయి

ఈ చిత్రంలో ఒక అందమైన అమ్మాయి ఉంది కదూ. అయితే ఈ చిత్రంలోనే కొన్ని జంతువులు దాగున్నాయి. వాటిని గుర్తించండి.

దారంతో గూడు కుట్టేస్తా...

❍ ఆలివ్ ఆకుపచ్చ రంగులో వుండే ఈ బుజ్జి పక్షిని దర్జీ పక్షి అంటారు. ఇంగ్లీషులో టైలర్ బర్డ్ అని పిలుస్తారు.

❍ ఇది పట్టణాల్లో... పల్లెల్లో ... రెండు చోట్లా సౌకర్యంగా బతికేస్తుంది. మన వరండాల్లోకి చుట్టం మాదిరిగా చొరవగా వచ్చేసి... కింద పడి వున్న ... దారపు ముక్కలు, పత్తి, దూది, వెంట్రుకలను ముక్కుకు కరుచుకుని వెళ్లిపోతుంది.

❍ ఇది తన గూటిని అద్భుతంగా కట్టుకుంటుంది తెల్సా. టైలర్ చొక్కా కుట్టినంత నాజూగ్గా ఆకులు, దారాలతో గూటిని కుట్టేస్తుంది.

❍ పెద్ద ఆకు దొరికితే దాన్నే మడిచి దారంతో కుడుతుంది. ఒకవేళ పెద్ద ఆకు దొరకకపోతే... రెండు మూడు చిన్న ఆకులనే కలిపి గూడు కుడుతుంది.

❍ మనం ఏదైనా కుట్టడం అయిపోయాక ముడి వేస్తాం కదా. అది కూడా గూడు కుట్టడం అయ్యాక చక్కగా ముడి వేసేస్తుంది. గూటి లోపల మెత్తటి పత్తి, వెంట్రుకలు, దారపు పోగులను పరుచుకుంటుంది. ఎంచక్కా గూటి లోపల గుడ్లు పెట్టి పొదుగుతుంది.

❍ దీనికి ఎర్రటి బూరుగు పూలల్లోని మకరందాన్ని పీల్చుకోవడమంటే చాలా ఇష్టం.

దారి కనుక్కోండి

ఈ చిత్రంలోని కుందేలు బజారు కెళ్లి తన పిల్లలకు కావలసిన వస్తువులను కొనుక్కొని ఇంటికి బయలుదేరింది. కాని ఇంటికి వెళ్లే దారి మరిచిపోయింది. మీరు దారి చూపించండి.



సమ్మర్‌లో సొరకాయ

వడలు

కావాల్సిన పదార్థాలు

సొరకాయ తురుము–1 కప్పు, బియ్యప్పిండి–1 కప్పు, పచ్చి మిర్చి, అల్లం పేస్టు–2 టీ స్పూన్లు, సన్నగా తరిగిన ఉల్లిపాయ–1, జీలకర్ర–1 టీ స్పూను, కరివేపాకు–4 రెబ్బలు, పెసరపప్పు, శనగపప్పు–2 టేబుల్ స్పూన్ల చొప్పున, ఉప్పు–రుచికి తగినంత, కొత్తిమీర తరుగు–అర కప్పు, నూనె–వేయించడానికి సరిపడా.

తయారు చేసే విధానం

ఒక వెడల్పాటి పాత్రలో సొరకాయ తురుము, బియ్యప్పిండి, పచ్చి మిర్చి, అల్లం పేస్టు, ఉల్లి, కరివేపాకు తరుగు, జీలకర్ర, పెసర పప్పు, శనగపప్పు, ఉప్పు, కొత్తిమీర తరుగు వేసి, నీరు పొయ్యకుండా బాగా కలిపి ముద్దలా చేసుకోవాలి. నిమ్మకాయ సైజులో ఉండలు చేసుకుని వెడల్పుగా వత్తుకుని నూనెలో దోరగా వేయించుకోవాలి. వేసవి సాయంత్రాల్లో ఫలహారంగా తింటే బాగుంటుంది.

పాయసం

కావాల్సిన పదార్థాలు

వేడిపాలు–రెండున్నర కప్పులు, సొరకాయ తురుము–1కప్పు, పంచదార–4 టేబుల్ స్పూన్లు, యాలకుల పొడి–అర టీ స్పూను, కుంకుమ పువ్వు–చిటికెడు, నెయ్యి– అర టేబుల్ స్పూన్, జీడిపప్పు, బాదం –10 చొప్పున.

తయారు చేసే విధానం

నెయ్యిలో జీడిపప్పు బాదం దోరగా వేగించి పక్కనుంచాలి. అదే కడాయిలో సొరకాయ తురుమును 6 నిమిషాలు వేయించి పాలు కలిపి 15 నిమిషాలు సన్నని మంటమీద ఉంచాలి. పాలు మరుగుతుండగా పంచదార వేసి మరో 10 నిమిషాలు ఉంచి యాలకుల పొడి, కుంకుమ పువ్వు, వేగించి జీడిపప్పు, బాదం చల్లి దించాలి. అతి సులభంగా చేసుకునే ఈ పాయసాన్ని పిల్లలు చాలా ఇష్టంగా తింటారు.

దోశ

కావాల్సిన పదార్థాలు

సొరకాయ –పావు కేజీ ముక్క, బియ్యప్పిండి–1 కప్పు, బొంబాయి రవ్వ–పావు కప్పు, మైదా–పావు కప్పు, అల్లం–అంగుళం ముక్క, పచ్చిమిర్చి–4, పెరుగు–1 టేబుల్ స్పూను, ఉప్పు–రుచికి సరిపడా, నూనె–కాల్చడానికి సరిపడా.

తయారు చేసే విధానం

లోతైన పాత్రలో బియ్యప్పిండి, బొంబాయి రవ్వ, మైదా, పెరుగు, ఉప్పు కలిపి అరగంట సేపు పక్కనుంచాలి. అల్లం, పచ్చి మిర్చి, సొరకాయ తురుము మిక్సీలో పేస్టు చేసి బియ్యప్పిండి మిశ్రమంలో కలిపి జారుగా దోశల పిండిలా చేసుకోవాలి. పెనంపై దోశలు పోసుకుని పైన సన్నగా తరిగిన ఉల్లి, కొత్తిమీర చల్లుకుంటే మరింత రుచిగా ఉంటాయి ఈ దోశలకు కొబ్బరి చట్నీ మంచి కాంబినేషన్.

పచ్చడి

కావాల్సిన పదార్థాలు

సొరకాయ, ఉల్లిపాయలు, పచ్చి మిర్చి, టమాటాలు, వెల్లుల్లి, ఉప్పు, పసుపు, నూనె, చింతపండు, కొత్తిమీర,

తయారు చేసే విధానం

సొరకాయ శుభ్రంగా కడిగి ఒక పెద్ద కప్పు ముక్కలు అయ్యేలా తరుక్కోవాలి. స్టవ్ మీద బాణలి పెట్టి 3 చెంచాల నూనె వేసి కాగాక సొరకాయ ముక్కలు వేయించాలి. తర్వాత వరుసగా ఉల్లిపాయ ముక్కలు, టమాటా ముక్కలు, పచ్చి మిర్చి కొద్దిగా చింతపండు, పసుపు, వెల్లుల్లి రెబ్బలు వేసి వేగనిచ్చి మెత్తబడ్డాక దించి ఉప్పు కొత్తిమీర వేసి పచ్చడి చేసుకోవాలి.

'పోల్' కపుల్

సుజి క్యు... టోబీ జె...! ఇద్దరూ ఇద్దరే! ఒకరిని మించి మరొకరు గొప్ప డాన్సర్లు! ఈ ఆస్ట్రేలియా జంట వేదికమీద నృత్యం చేసిందీ అంటే ప్రేక్షకులు ప్రతిమలైపోవాల్సిందే. అలా వారు డాన్స్ చేస్తున్నంత సేపూ వీక్షకుల నయనాల్లో మెరుపు, పెదవులపై చిరు నవ్వు నిలిచి వుండాల్సిందే. పోల్ డాన్స్‌ను అంత అద్భుతంగా చేయాలంటే మాటలు కాదు! ఒకరి మీద ఒకరికి అపారమైన నమ్మకముండాలి! ఆ విశ్వాసంతోనే ప్రపంచ పర్యటన చేస్తూ పోటీల్లో పాల్గొంటూ విజయ ఢంకా మోగిస్తున్నారు. పార్టీల్లోనూ, పెళ్లిళ్లలోనూ, ఆహ్వానం మేరకు పలు ప్రసిద్ధ సంస్థల కార్యక్రమాల్లోనూ డాన్స్ చేసి ప్రేక్షకులను మెప్పిస్తుంటారు. ఓ వైపు వ్యక్తిగత సాధన... మరోవైపు నూతన నృత్య భంగిమల అన్వేషణ... ఇంకోవైపు విద్యార్థులకు శిక్షణ ఇస్తూ క్షణం తీరిక లేని ఈ భార్యాభర్తలు భవిష్యత్‌లో... కోళ్లు, మేకలు, ఆవులు పెంచుకుంటూ ... ప్రశాంత జీవనం గడపాలనుకుంటున్నారు. •

ఒంటరి నిర్మాణం

విజయం సాధించాలనీ, అద్భుతాలు సృజించాలనీ, రికార్డులు బద్దలు కొట్టాలనీ, విశ్వవ్యాప్త గుర్తింపు పొందాలనీ తపనపడే వారెందరో. సాధనతో సత్తా చాటడం చెప్పకున్నంత సులువు కాదు. అందుకు కఠిన శ్రమ... పట్టుదల... టన్నుల కొద్దీ కావాలి. అవన్నీ జస్టో గల్లెగో మార్టినెజాలో పుష్కలంగా వున్నాయి కనకనే... ఎనభైమూడేళ్ల వయసులోనూ అలుపూ సొలుపూ లేకుండా లక్ష్య సాధన దిశగా పని చేసుకుపోతున్నాడు. మాడ్రిడ్‌కు చెందిన గల్లెగో ఒకప్పుడు క్రైస్తవ సన్యాసి. యాభయ్యేళ్ల కిందట మేరీ మాత జ్ఞాపికగా ఓ చర్చిని నిర్మించాలన్న ఆలోచన వచ్చింతనికి. అందుకు కావాల్సిన పెట్టుబడిగానీ, వనరులుగానీ అతని దగ్గర లేవు. అలాగని వెనక్కి తగ్గలేదు. తనకు అందుబాటులో వున్న వ్యర్థాలను, నిరుపయోగంగా పడివున్న విడిభాగాలను ఉపయోగించి నిర్మాణం ప్రారంభించాడు. అలా యాభయ్యేళ్లగా వంటరిగా చర్చిని కడుతూనే వున్నాడు. నిర్మాణం పూర్తికాకపోతేనేం! చర్చి నేపథ్య గాథను తెలుసుకున్న వారెందరో వచ్చి చూసెళుతుంటారు. ఈ కథ విని స్ఫూర్తి పొందిన జేమ్స్ రోగన్ అనే దర్శకుడు ఏకంగా ఓ లఘు చిత్రాన్నే (ది మేడ్ మేన్ అండ్ ది కెథెడ్రల్) రూపొందించాడు. అలా అంతర్జాలంలోనూ, పత్రికల్లోనూ జస్టో గెల్లగో చర్చికి విపరీతమైన ప్రచారం వచ్చేసింది. జనంలో మాత్రం మిశ్రమ స్పందన వస్తోంది. కొందరు 'ఇతను కాస్త తేడా' అంటే, మరి కొందరు మాత్రం ప్రశంసిస్తుంటారు. కానీ నిర్మాణం పూర్తయిన చర్చిని అతను చూడగలడో లేదోనన్న సందేహం ఇంకొందరిది. ఏదేమైనా జస్టో పట్టుదలను మెచ్చుకోకుండా వుండలేం! ●



జస్టో గల్లెగో మార్టినెజా